# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 27-8-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 22 పేజీలు:6 వెల: రూ.1/-


## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని సౌకర్యాలు కల్పించాలి : కలెక్టర్ పాటిల్

సిద్దిపేట ఆగష్టు 26: సిద్దిపేట రూరల్ మండలం చింతమడక, మాచాపూర్, సీతరాంపల్లి గ్రామాల్లో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు.

నిర్మాణాలు పూర్తయిన ఇండ్లను లబ్దిదారులకు అందించేందుకు కావాల్సిన తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ, ఇతర సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, ఆర్‌డీఓ అనంతరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గాంధీజీ పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాలి : మంత్రి తలసాని



హైదరాబాద్, ఆగష్టు 26: దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్ర్యం తీసుకొచ్చిన గాంధీజీని స్మరించుకోవాల్సిన బాధ్యత మన పై ఉందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధి ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి శ్రీనివాస్ యాదవ్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1951 సంవత్సరంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి ఎంతో చరిత్ర ఉన్నదని, ఈ రహదారికి కూడా ఓఉ రోడ్ గా నామకరణం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భావితరాలకు స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల గురించి తెలియజెప్పాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

అందులో భాగంగానే ఇక్కడి గాంధీ విగ్రహం పరిసరాలను ఆహ్లాదకరంగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పనులు వేగంగా సాగుతున్నాయని, అక్టోబర్ 2 న గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించనున్నట్లు చెప్పారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, ఎలెక్ట్రికల్ డీఈ శ్రీధర్, హార్టికల్చర్ అధికారి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ చిత్ర ప్రదర్శనకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు : మంత్రి తలసాని

హైదరాబాద్, ఆగష్టు 26: దేశ స్వాతంత్ర్య చరిత్రను విద్యార్థులకు తెలియజెప్పాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వజ్రోత్సవాలలో భాగంగా గాంధీ చిత్ర ప్రదర్శనకు సహకరించిన తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, డిజిటల్ సర్వీస్ ప్రతినిధులను మాసబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో మంత్రి వారిని సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత వజ్రోత్సవాలు జరుపుతున్న శుభ సందర్భంలో సీఎం కేసీఆర్ 15 రోజుల వేడుకలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల చరిత్ర తెలువాలని సీఎం కేసీఆర్ ఆలోచన చేశారు. గాంధీ సినిమాను ఇప్పటి పిల్లలకు చూపించాలని నిర్ణయం తీసుకున్నారు.

552 సినిమా థియేటర్లలో గాంధీ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించామన్నారు. 22 లక్షల 57 వేల మంది ఈ సినిమాను వీక్షించారని మంత్రి తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంత పెద్ద ప్రోగ్రాం విజయవంతం అయింది. అన్ని జిల్లాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు సినిమాను వీక్షించారు.

ఇంత పెద్ద విజయం అందించినందుకు సినిమా ఇండస్ట్రీ వారికి ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కూర్మచలం, సీఎస్ సోమేశ్ కుమార్ దతదితరులు ఉన్నారు.

## అస్వస్థకు గురై జైల్లో కుప్పకూలిన మహారాష్ట్ర మాజీ హోంమంత్రి

ముంబై, ఆగష్టు 26: మనీలాండరింగ్ కేసులో గత ఏడాది నవంబర్ 2న అరెస్టైన మహారాష్ట్ర మాజీ హోంమంత్రి, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) సీనియర్ నేత అనిల్ దేశ్‌ముఖ్.. ఈ మధ్యాహ్నం తీవ్ర అస్వస్థతకు గురై జైల్లో కుప్పకూలారు. దాంతో ఆర్థర్ జైలు సిబ్బంది ఆయనను హుటాహుటిన ముంబైలోని జేజే హాస్పిటల్‌కు తరలించి చికిత్స చేయిస్తున్నారు.

అనిల్ దేశ్‌ముఖ్ ఉన్నట్టుండి అస్వస్థతకు గురయ్యారని, ఛాతిలో నొప్పిగా ఉందని చెబుతూ కుప్పకూలి పోయారని జైలు అధికారులు తెలిపారు. ప్రస్తుతం అనిల్ దేశ్‌ముఖ్ ఆరోగ్యం నిలకడగానే ఉన్నదని వైద్యులు చెప్పారు. రక్తపోటు అధికంగా ఉందని చెప్పారు. చాతిలో నొప్పిగా ఉందని చెబుతుండటంతో అవసరమైన వైద్య పరీక్షలు చేసినట్లు వెల్లడించారు.

72 ఏండ్ల అనిల్ దేశ్‌ముఖ్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు రావడంతో సీబీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఆ తర్వాత 2021, నవంబర్ 2న ఈడీ ఆయనను అరెస్టు చేసింది. ప్రస్తుతం తన పర్సనల్ సెక్రెటరీ సంజీవ్ పలాండే, పర్సనల్ అసిస్టెంట్ కుందన్ షిండేతో కలిసి ఆర్థర్ జైల్లో ఉన్నారు. కాగా, దేశ్‌ముఖ్ ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో కూడా అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు.

చరిత్రలో నేటినిజం






(ఆగష్టు 27 న్యాయమూర్తి ఎన్.వీ. రమణ జననం..)

–రాధశ్రీ
సెల్:9494481210



## సైనికులను గౌరవించుకోవాలి.. భారంగా పరిగణించరాదు:కేటీఆర్

హైదరాబాద్, ఆగష్టు 26: అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా, ఇతర సదుపాయాలను నిలిపివేసి, కేవలం ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని కర్ణాటక కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్పందించారు. జాతీయవాదం గురించి పెద్దగా మాట్లాడే పార్టీ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అవమానకరమని కేటీఆర్ ట్వీట్ చేశారు. సాయుధ దళాల్లో పని చేసిన సైనికులను మనం గౌరవించుకోవాలి కానీ ఆర్థిక భారంగా పరిగణించరాదు అని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని కర్ణాటక ప్రభుత్వం ఉపసంహరించుకుంటుందని ఆశిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ అమరవీరుల కుటుంబాలకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా, ఇతర సదుపాయాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. కర్ణాటక కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని మాజీ సైనికులు తీవ్రంగా వ్యతిరేకించారు. న్యాయశాఖ మంత్రి జేసీ మధుస్వామి మీడియాతో మాట్లాడుతూ.. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఇచ్చే నష్ట పరిహారం, భూమికి బదులుగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు.

దీనిపై మాజీ సైనికాధికారి రవి మునిస్వామి మాట్లాడుతూ.. ఇండియాలో చాలా రాష్ట్రాలు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండానే అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగంతో పాటు భూమి, పరిహారం కూడా ఇస్తున్నాయని తెలిపారు. కానీ కర్ణాటక ప్రభుత్వం మాత్రం అమరవీరుల కుటుంబాలను పట్టించుకోవడం లేదు.

ఇతర సదుపాయాలను కల్పించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదని మునిస్వామి పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం రెండు ఎకరాల సాగు భూమి లేదా 8 ఎకరాల మెట్ట భూములు ఇవ్వాలి. కానీ ప్రభుత్వం అలా చేయడం లేదని మునిస్వామి తెలిపారు.

## సిటీ కాలేజీ పూర్వ వైభవానికి ప్రభుత్వం కృషి : మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, ఆగష్టు 26: హైదరాబాద్‌లోని సిటీ కాలేజీ పూర్వ వైభవానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుంది. అందుకు తగ్గ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. సిటీ కళాశాల, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన శత వసంతాల వేడుక 'మెగా ఫెస్ట్ 2022' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఒక విద్యా సంస్థ వస్తే ఆ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. విద్య గొప్ప మార్పులకు, వెలుగులకు కారణం అవుతుంది. ఇందుకు సిటీ కాలేజీ ఒక నిదర్శనం అన్నారు. వందేళ్ల కింద నిజాం స్థాపించిన ఈ కాలేజీ నుంచి ఎంతోమంది మేధావులు, విద్యావంతులు వచ్చారు.

వారు విద్య, రాజకీయం, పరిశోధన వంటి అనేక రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరారు. సిటీ కాలేజీ చదువుకు మాత్రమే కాదు.. సామాజిక ఉద్యమాలకు వేదిక అని పేర్కొన్నారు. జయశంకర్ సార్ తరచూ సిటీ కాలేజీ గురించి చెప్పేవారు. కాలేజీలో రూ. 8కోట్లతో కొత్త బ్లాక్ నిర్మాణం ప్రభుత్వం చేస్తున్నది.

వందేళ్ల చరిత్ర ఉన్న ఈ భవన పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి. సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.

## ప్రపంచ వ్యవసాయానికి ఆదర్శం నానో యూరియా: మంత్రి నిరంజన్ రెడ్డి




హైదరాబాద్, ఆగష్టు 26: దేశంలో పంటల ఉత్పాదకత పెంచేందుకు ఆధునిక వంగడాలు, రసాయనిక ఎరువుల వాడకం మొదలైందని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆహార అవసరాలను తీర్చేందుకు నూతన పద్ధతులను అనుసరించడం ప్రారంభించారని తెలిపారు. మనవాళికి, జీవరాశికి అవసరమైన ఆహారమంతా ఈ భూమి నుంచి ఉత్పత్తికావాల్సిందేనని చెప్పారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం, నానో యూరియా ఆవశ్యకతపై జరిగిన సదస్సులో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమెరికాలో స్థిరపడిన రమేష్ రాలియా నానో యూరియాను కనుగొన్నారని, భారత రైతాంగం శ్రేయస్సు కోసం నానో యూరియా టెక్నాలజీని ఇఫ్కోకు అందించారని చెప్పారు. నానో టెక్నాలజీతో తొలిసారిగా యూరియాను ద్రవరూపంలో తీసుకొచ్చారని వెల్లడించారు. దీంతో ఎరువుల సంచులను తరలించే పెద్ద ప్రక్రియను సులభతరం చేశారని తెలిపారు. ప్రపంచ వ్యసాయానికి నానో యూరియా ఆదర్శమన్నారు.

పంటలు పండటానికి ప్రధానంగా భూమిలో పోషకాలు అవసరమని, ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో రకమైన పోషకాలు ఉంటాయని మంత్రి అన్నారు. రసాయన ఎరువుల వాడకంలో గత ప్రభుత్వాలు రైతులకు సరైన పరిజ్ఞానం కల్పించకపోవడంతో ఎవరికి తోచినట్లు వారు వాడారని, దీంతో భూమిలో పోషకాలు లోపించడం, అధికం కావడం వంటివి జరిగాయని చెప్పారు. భూమికి అవసరమైన పోషకాలు ఏమిటి, ఎంత వాడాలి అనేదానిపై రైతులకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

దేశంలో వినియోగించే 70 శాతం యూరియా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని చెప్పారు.

అత్యధిక ఎరువులు, యూరియా వాడకం మూలంగా చెరువులు, కుంటలు, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి అనేక దుష్పరిణామాలను అరికట్టడం, రైతాంగానికి మేలు చేయాలనే ఉద్దేశంతో తెలంగాణలో నానో యూరియాను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

దేశంలో వివిధ రాష్ట్రాలతోపాటు తెలంగాణలో కూడా యూరియాను మోతాదుకు మించి వాడుతున్నామని, ఈ నేపథ్యంలోనే రైతులను నానో యూరియా వైపు రైతులను మళ్లించాలని నిర్ణయించామన్నారు. ట్రేడర్లు, వ్యాపారులు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు రైతులను ఈ దిశగా మళ్లించేందుకు సహకరించాలిని కోరారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కలకు పత్రహరితం ఎక్కువగా అంది పంట వేగంగా ఎదుగుతుందని వెల్లడించారు. 500 మిల్లీలీటర్ల నానో యూరియా ఒక యూరియా బస్తాతో సమానమని పేర్కొన్నారు. యూరియా 30 నుంచి 50 శాతం మాత్రమే మొక్కకు ఉపయోగపడుతుందని,నానో యూరియా 80 శాతం వరకు పనిచేసి మొక్క ఎదుగుదలకు తోడ్పడుతుందని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు.

## పల్లె ప్రగతిపై జాతీయ స్థాయిలో ప్రశంసలు : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, ఆగష్టు 26: తెలంగాణలోని గ్రామాల అభివృద్ధి దేశ వ్యాప్తంగా అందరి మన్ననలు అందుకుంటున్నదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఇక్కడ అమలు అవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రత్యేకించి పల్లె ప్రగతి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంటున్నదని ఆయన తెలిపారు.

కాగా, ఈ నెల 22, 23 తేదీల్లో కేంద్ర ప్రభుత్వం చండీగఢ్‌లో నిర్వహించిన జాతీయ సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొన్న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తెలంగాణ అభివృద్ధిని సెమినార్‌లో వివరించారు.

దీంతో ఈ కార్యక్రమానికి హాజరైన మిగతా రాష్ట్రాల స్థానిక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తెలంగాణ పల్లెల అభివృద్ధిపై ప్రశంసలు కురిపించారని.. దేశంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ లింగన్న గౌడ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి వివరించారు.

ఈ మేరకు మంత్రి సర్పంచ్, సెమినార్‌లో పాల్గొన్న ఇతర ప్రజాప్రతినిధులను అభినందించారు. ఈ ఘనత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు దక్కుతుందని మంత్రి పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీ కవితని పరామర్శించిన -అల్లం నారాయణ



హైదరాబాద్, ఆగష్టు 26: ఇటీవల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బీజేపీ శ్రేణులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈరోజు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ .. కవితని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెని పరామర్శించి సంఘీభావం తెలియజేశారు. అల్లం నారాయణతో పాటు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కూడా కవితని కలిసిన వారిలో ఉన్నారు.

## దేశ ప్రతిష్టను మంటగల్పుతున్న బీజేపీ : మంత్రి కొప్పుల ఫైర్



హైదరాబాద్, ఆగష్టు 26: ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలను కూలదోస్తూ కేంద్రంలోని బీజేపీ పార్టీ దేశ ప్రతిష్టను మంటగల్పుతున్నదని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఫైర్ అయ్యారు. రాజ్యసభ సభ్యుడుదామోదర్ రావు, పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తాతో కలిసి శుక్రవారం ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లి తమ సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..బీజేపీకి ప్రజలంటే పట్టింపు లేదు. రాజ్యాంగం పట్ల గౌరవం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. బీజేపీ ఢిల్లీ నాయకులు నిరాధారమైన ఆరోపణలకు దిగితే..ఇక్కడి గల్లీ నాయకులు, కాషాయ గుండాలు ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

బీజేపీ నాయకులు తమను తాము ఎక్కువగా ఊహించుకుంటూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కుటుంబ సభ్యులు, టీఆర్ఎస్ పై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతతకు, అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టకు భంగం కలిగించేందుకు.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్, ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే రాజాసింగ్ లు కుట్రలు పన్నుతున్నారన్నారని ఆరోపించారు.

శాంతికి భంగం కలిగించే బీజేపీ నాయకుల చర్యలను, రౌడీయిజాన్ని సహించవద్దని, చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు.

## భారత్‌లో 6జీ నెట్‌వర్క్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఆగష్టు 26: భారత్‌లో 5జీ సేవలు ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతుండగా 6జీ సర్వీసులపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ దశాబ్దం చివరినాటికి దేశంలో 6జీ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కసరత్తు సాగుతోందని ప్రధాని వెల్లడించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఈవెంట్‌లో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు.

ఈ దశాబ్దాంతానికి 6జీ సేవలు ప్రారంభించేందుకు మనం సన్నాహాలు చేపడతున్నామని ప్రధాని చెప్పారు. గేమింగ్, వినోద రంగాల్లో భారత సొల్యూషన్స్ కోసం ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. ఇక అంతకుముందు 5జీ సేవలు అక్టోబర్ 12 నాటికి ప్రారంభమవుతాయని ఆశిస్తున్నామని టెలికాం మంత్రి అశ్వనీ వైష్ణవ్ పేర్కొన్నారు.

టెలికాం ఆపరేటర్లు ఈ దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేశారని, ఇన్‌స్టలేషన్స్ జరుగుతున్నాయని చెప్పారు. అక్టోబర్ 12 నాటికి 5జీ సేవలు షురూ అవుతాయని, ఆపై దేశవ్యాప్తంగా పలు నగరాలు, పట్టణాలకు విస్తరిస్తాయని అన్నారు. తొలుత హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై, అహ్మదాబాద్, బెంగళూర్, గురుగ్రాం, లక్నో, కోల్‌కతా, ముంబై సహా 13 నగరాల్లో 5జీ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# సూక్ష్మ ధూళి కణ కాలుష్య కోరల్లో భారత మహానగరాలు

## (అమెరికన్ అధ్యయన సంస్థ "హెల్త్ ఎఫెక్ట్స్ ఇనిస్టిట్యూట్" తాజా నివేదిక ఆధారంగా)

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) నిర్ధేసించిన స్థాయిని దాటి ప్రపంచ మహానగరాల్లో గాలి కాలుష్యం నగరవాసుల ఆయురారోగ్యాలు ప్రమాదకరంగా మారుతున్నదని తాజా అధ్యయన అంశాలు వెల్లడిస్తున్నాయి. ప్రపంచ నగరాల్లోనే అత్యధిక పియం2.5 (సూక్ష్మ ధూళి కణాల కాలుష్యం లేదా పార్టిక్యులేట్ మాటర్) గాలి కాలుష్య నగరాల జాబితాలో ఢిల్లీ, కొల్‌కతాలు తొలి స్థానాల్లో నిలవడం భారత నగరాల గరళ గాలులకు అద్దపడుతున్నది. అత్యంత ప్రమాదకర అనారోగ్యాలకు కారణమవుతున్న పియం2.5, నైట్రోజన్ డై ఆక్సైడ్ పరిమాణ అధ్యయనంలో పలు ప్రపంచ నగరాల ప్రమాదకర స్థితులు బహిర్గతం అవుతున్నాయి. నైట్రోజన్ డై ఆక్సైడ్ కాలుష్యంలో షాంఘై (చైనా), మాస్కో (రష్యా) నగరాలు ముందుండటం గమనించారు. అమెరికాకు చెందిన 'హెల్త్ ఎఫెక్ట్స్ ఇనిస్టిట్యూట్' విడుదల చేసిన అధ్యయన నివేదికలో పలు భారత నగరాల గాలి కాలుష్య స్థాయిలు ప్రమాదకర స్థితికి చేరాయని, నగర పౌరుల ఆరోగ్య గాల్లో దీపం అయ్యిందని హెచ్చరించింది.

2010-19 మధ్య కాలంలో ప్రపంచ నగరాల్లో 'ఏయిర్ క్వాలిటీ అండ్ హెల్త్ ఇన్ సిటీస్' శాస్త్రీయ అధ్యయనంలో పియం2.5తో పాటు నైట్రోజన్ డై ఆక్సైడ్ కాలుష్యాలను విశ్లేషించి ఫలితాలను వెల్లడించారు. పియం2.5 కాలుష్యంలో అల్పాదాయ, మధ్య ఆదాయ దేశాలకు చెందిన నగరాలు ముందున్నాయని, నైట్రోజన్ డై ఆక్సైడ్ కాలుష్యంలో అధిక ఆదాయ దేశాలకు చెందిన నగరాలు ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా 7,239 నగరాల్లో పియం2.5, నైట్రోజన్ డై ఆక్సైడ్ పరిమాణాలను అధ్యయనం చేసిన సంస్థ తమ నివేదికను ఇటీవల బోస్టన్‌లో విడుదల చేశారు. 2019లో పియం2.5 కాలుష్య కారణంగా 7,239 నగరాల్లో 1.7 మిలియన్ల నగరవాసులు ప్రాణాలు కోల్పోయారని అంచనా వేసారు. ఆసియా, ఆఫ్రికా, తూర్పు కేంద్ర యూరోప్ దేశాల్లో గాలి కాలుష్యం అత్యధికంగా నమోదు కావడం గమనించారు. గత అధ్యయన ఫలితాల విశ్లేషణలో ప్రతి 9 మరణాల్లో ఒకటి గాలి కాలుష్య కారణంగా జరిగినట్లు, 2019లో 6.7 మరణాలు గాలి కాలుష్య భూతం వల్ల జరిగినట్లు తేలింది. శ్వస, హృదయ సంబంధ వ్యాధులతో బాధ పడుతున్న యువత, వృద్ధులు అధికంగా గాలి కాలుష్యంతో మరణం అంచున జీవిస్తున్నట్లు తేలింది. పియం2.5 పరిమాణం ఘనపు మీటర్‌కు 5 మైక్రోగ్రామ్‌లు, నైట్రోజన్ డై ఆక్సైడ్ పరిమాణం 10 లోపు మాత్రమే ఉండాలని ఐరాస ప్రమాణీకరించిన విషయం గుర్తుంచుకోవాలి.

**సూక్ష్మ ధూళి కణాల కాలుష్య (పియం2.5) నగరాలు:**

అత్యధిక పియం2.5 గాలి కాలుష్య నగరాల జాబితాలో ఢిల్లీ (ఇండియా), కోల్‌కతా (ఇండియా), కానో (నైజీరియా), లిమా (పెరూ), ఢాకా (బంగ్లాదేశ్), జకార్తా (ఇండోనేషియా), లాగోస్ (నైజీరియా), కరాచీ (పాకిస్థాన్), బీజింగ్ (చైనా), అక్రా (ఘనా) నగరాలు తొలి పది స్థానాలను పొందాయి. ముంబాయి నగరం జాబితాలో 14వ స్థానంలో నిలిచింది. ఢిల్లీలో పియం2.5 పరిమాణం ఘనపు మీటర్‌కు 110 మైక్రోగ్రామ్‌లుగా నమోదు కోల్‌కతాలో 84, 10వ స్థానంలో నిలిచిన అక్రా నగరంలో 51.9 పరిమాణంలో ధూళి కణ కాలుష్యం గుర్తించబడింది. (ఐరాస సూచన ప్రకారం పియం2.5 పరిమాణం 5 మైక్రోగ్రామ్‌లు మించరాదు) పియం2.5 కాలుష్యం క్రమంగా పెరుగుతున్న 20 నగరాల్లో 18 నగరాలు ఇండియాకు చెందినవే ఉన్నాయనే (మిగిలిన రెండు ఇండోనేషియా నగరాలు) కఠిన వాస్తవం భారతీయుల భయానికి కారణంగా నిలుస్తున్నాయి. ఇండియా, ఇండోనేషియా నగరాల్లో పియం2.5 ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నట్లు గమనించారు. పియం2.5 పెరుగుతున్న 50 ప్రపంచ నగరాల్లో ఇండియాకు చెందిన నగరాలు 41, ఇండోనేషియాకు చెందిన 09 నగరాలు ఉన్నాయని తెలుస్తున్నది. 2010-19 మధ్య కాలంలో పియం2.5 కాలుష్య తగ్గిన నగరాల్లో చైనా పట్టణాలు అధికంగా ఉన్నట్లు తేలింది. బీజింగ్ నగరంలో ప్రతి లక్ష జనాభాలో అత్యధికంగా 124 మంది పియం2.5 కాలుష్యంతో మరణిస్తున్నారని, 6వ స్థానంలో ఢిల్లీలో 106 మంది, 8వ స్థానంలో 99 మంది మరణిస్తున్నారని విశ్లేషించబడింది.

**నైట్రోజన్ డై ఆక్సైడ్ కాలుష్య నగరాలు:**

షాంఘై (చైనా), మాస్కో (రష్యా), టెహ్రాన్ (ఇరాన్), పీటర్స్‌బర్గ్ (రష్యా), బీజింగ్ (చైనా), కైరో (ఈజిప్ట్), అస్గభట్ (తుర్కమిస్థాన్), మిన్‌స్క్ (బెలారస్), ఇస్థాంబుల్ (టర్కీ), హో చి మిన్హా సిటీ (వియత్నామ్) నగరాలు తొలి పది స్థానాలను ఆక్రమించాయి. షాంఘై నగరంలో ఘనపు మీటర్‌కు 41 మైక్రోగ్రామ్‌ల నైట్రోజన్ డై ఆక్సైడ్ పరిమాణం గుర్తించబడగా 10వ స్థానంలో ఉన్న హో చి మిన్హా సిటీ (వియత్నామ్)లో 34.7 రికార్డు కావడం గుర్తించారు. ఐరాస సూచనల ప్రకారం నైట్రోజన్ డై ఆక్సైడ్ పరిమాణం 10 మైక్రోగ్రామ్‌లు మించరాదనే విషయం మరువరాదు.

ప్రపంచవ్యాప్తంగా పట్టణీకరణ ఊడలు విస్తరించడంతో నగరాల్లో గాలి కాలుష్య స్థాయిలు ప్రమాదక స్థాయిని దాటడంతో తీవ్ర ప్రజారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, సత్వరమే ప్రభుత్వ సమన్వయంతో నగరవాసులు తగు ముందు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. 2050 నాటికి ప్రపంచ జనాభాలో 68 శాతం నగరాల్లో జీవిస్తారనే విషయాలను మదిలో పెట్టుకొని గాలి కాలుష్య కట్టడికి కఠిన నియమనిబంధనలు అమలు చేయాల్సి ఉంటుంది. అల్ప ఆదాయ, మధ్య ఆదాయ దేశాల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఐరాస వివరాల ప్రకారం ప్రపంచ నగరాల్లో 117 మాత్రమే పియం2.5 కాలుష్య నిర్ధారణ వ్యవస్థలను కలిగి ఉన్నాయని, 74 నగరాల్లో మాత్రమే నైట్రోజన్ డై ఆక్సైడ్ నిర్ధారణ వ్యవస్థలను కలిగి ఉన్నట్లు తేలింది.

శిలాజ ఇంధన వాడకం, పవర్ ప్లాంట్లు, పారిశ్రామిక వ్యర్థాలు, వంట చెరుకు మండించడం వంటి కారణాలతో గాలిలో నైట్రోజన్ డై ఆక్సైడ్ కాలుష్యం పెరుగుతుందని మనకు తెలుసు. రోడ్లపై అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం, జనసాంద్రత పెరగడంతో 86 శాతం నగరాల్లో నైట్రోజన్ డై ఆక్సైడ్ ప్రమాదకర స్థాయిని దాటి 2.6 మిలియన్ల నగరవాసుల ఆరోగ్య సమస్యకు కారణం అవుతున్నది. భూతాపం, పర్యావరణ కాలుష్యం, ప్లాస్టిక్ భూతం లాంటి కాలుష్య సంక్షోభాగ్నికి పట్టణీకరణ ఆజ్యం పోస్తున్నది. ఆధునిక హంగులు అద్దుకొని వెలుగుతున్న పట్టణాల్లో రానున్న రోజుల్లో గాలి కాలుష్యంతో చిమ్మ చీకట్లు కమ్ముకోనున్నాయనే గంభీర విషయాన్ని మరిచి పోరాదు. గ్రామాలను వదిలి పట్టణాలకు పెరిగిన వలసలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. కరోనా అకాలంలో జరిగినట్లు సమీప భవిష్యత్తులో నగరవాసులు తిరిగి గ్రామాలకు వలసలు వెళ్లాల్సిన రోజులు రావచ్చని అంచనా వేస్తున్నారు. నగరాలు నరకకూపాలు కావద్దని కోరుకుందాం. ఇలాంటి కాలుష్య వాతావరణాన్ని కట్టడి చేయడానికి ప్రభుత్వాలు, పౌర సమాజం ప్రతినబూని జీవనశైలిని మార్చుకోవాలని ఆశిద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# మదర్ థెరిసా సేవలు ఆదర్శనీయం -మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



అమరావతి, ఆగష్టు 26: మదర్ థెరిసా సేవలు ఆదర్శనీయమని.. ప్రతి ఒక్కరూ అనుసరించదగ్గవని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం మదర్ థెరిసా 113వ జయంతిని పురస్కరించుకొని ఆయన నగరంలోని మదర్ థెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ.. ఎక్కడో విదేశాల్లో పుట్టిన మదర్ థెరిసా భారతదేశానికి వచ్చి ఇక్కడ ఉన్నటువంటి ఎంతో మంది రోగులకు వైద్య సేవలందించారన్నారు.

అలాగే ఎటువంటి సౌకర్యం లేని కాలంలో ప్రతి ఒక్కరికి విద్యను అందించాలన్న ఉద్దేశంతో తమ మిషనరీస్ ఆఫ్ చారిటీస్ ద్వారా ఎన్నో విద్యాలయాల నెలకొల్పి లక్షలాది మంది విద్యను అభ్యసించేలా చేసిన ఘనత ఒక మదర్ థెరిసాకే దక్కుతుందన్నారు. మదర్ థెరిసా భౌతికంగా మన మధ్యన లేకపోయినప్పటికీ ఆమె చూపించిన మార్గాలు నేటికీ కొనసాగుతూ ఎంతోమందికి మార్గదర్శనం చేస్తున్నాయని ఆయన కొనియాడారు. సేవే పరమావధిగా తన జీవితాన్ని పేదలకు సేవ చేయడానికి అంకితం ఇచ్చిన మదర్ థెరిసాను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీజీ వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మరియు స్థిరమైన ఏవియేషన్ టెక్నాలజీ సహకారం సులభతరం

న్యూఢిల్లీ,ఆగష్టు 26: ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మరియు స్వీడన్‌కు చెందిన ఎల్‌ఎఫ్‌వి ఎయిర్ నావిగేషన్ సర్వీసెస్ ఈరోజు న్యూఢిల్లీలోని ఏఏఐ కార్పొరేట్ హెడ్‌క్వార్టర్స్‌లో అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

స్మార్ట్ ఏవియేషన్ సొల్యూషన్స్‌ను అన్వేషించడానికి, తదుపరి తరం స్థిరమైన ఏవియేషన్ టెక్నాలజీని నిర్మించడంలో మరియు అమలు చేయడంలో భారతదేశం మరియు స్వీడన్‌ల

రెండు ఎయిర్ నావిగేషన్ సర్వీస్ ప్రొవైడర్లను ఈ ఒప్పందం ఒకచోట చేర్చింది. ఈ ఎమ్ఓయు రెండు దేశాల మధ్య విమానయాన నైపుణ్యం మరియు సాంకేతికత ద్వైపాక్షిక మార్పిడికి మార్గం సుగమం చేస్తుంది. ఇది స్వీడిష్ ఆవిష్కరణ మరియు నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటూ భారతీయ కంపెనీలను వృద్ధిని వేగవంతం చేయడానికి అనుమతిస్తుంది. ఎంఓయూ కింద, కంపెనీలు పరస్పర ఆసక్తి ఉన్న రంగాల్లో సహకరించుకోవచ్చు.

ఎం. సురేష్, సభ్యుడు (ఎయిర్ నావిగేషన్ సర్వీసెస్), ఏఏఐ మరియు శ్రీ మాగ్నస్ కోరెల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎల్‌ఎఫ్‌వి స్వీడన్ ఈ ఎమ్ఓయుపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏఐ చైర్మన్ శ్రీ సంజీవ్ కుమార్ ; ఎంఎస్. మాలిన్ సెడర్‌ఫెల్ట్ ఓస్ట్‌బర్గ్, స్టేట్ సెక్రటరీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మంత్రిత్వ శాఖ, స్వీడన్, హెచ్‌ఈ క్లాస్ మోలిన్, భారతదేశంలో స్వీడన్ రాయబారి మరియు హెచ్.ఇ. తన్మయ లాల్, స్వీడన్‌లో భారత రాయబారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఏఐ,ఎల్‌ఎఫ్‌వి, స్వీడన్ ఎంబసీ, న్యూఢిల్లీ మరియు బిజినెస్ స్వీడన్ -ది స్వీడిష్ ట్రేడ్ డ ఇన్వెస్ట్ కౌన్సిల్ నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# 31 వరకు వరంగల్ కమిషనరేట్ పరిధిలో సభలు, ర్యాలీలపై నిషేధం

వరంగల్, ఆగష్టు 26: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సభలు, ర్యాలీలపై పోలీసులు నిషేధం విధించారు. ఈ మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషీ ఉత్తర్వులు జారీచేశారు. నగరంలో శాంతి భద్రతలు, ప్రశాంతతను కాపాడాలనే ఉద్దేశంతో నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నుంచి ఈ నెల 31 వరకు ఇవి అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఉత్తర్వులు ఉల్లంఘించినవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# భారత్‌ఏ100 కోసం పోటీతత్వ రోడ్‌మ్యాప్‌ను విడుదల చేయనున్న ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి

న్యూఢిల్లీ,ఆగష్టు 26: భారత్‌ఏ100 కోసం కాంపిటేటివ్‌నెస్ రోడ్‌మ్యాప్‌ను ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి 30 ఆగస్ట్ 2022న విడుదల చేయనుంది. ఈ రోడ్‌మ్యాప్‌ను ఈఏసీ-పీఎం, ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటేటివ్‌నెస్ సంయుక్తంగా తయారు చేశాయి. దీనికి డా. అమిత్ కపూర్, ప్రొఫెసర్ మైఖేల్ ఈ. పోర్టర్, డా.క్రిస్టియన్ కేటెల్స్(హార్వర్డ్ బిజినెస్ స్కూల్) అధ్యక్షత వహించారు. ఈఏసీ-పీఎం రూపొందించిన ఈ రోడ్‌మ్యాప్ పత్రాన్ని డాక్టర్ బిబేక్ దేబ్రాయ్, ఛైర్మన్ ఈఏసీ-పీఎం, అమితాబ్ కాంత్, షెర్పా, జీ-20, సంజీవ్ సన్యాల్, సభ్యులు ఈఏసీ-పీఎం సమక్షంలో విడుదల చేయబడుతుంది. ఈ కార్యక్రమానికి ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాంపిటీటివ్‌నెస్, విజిటింగ్ లెక్చరర్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ అమిత్ కపూర్ కీలకోపన్యాసం చేయనున్నారు; హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌కు చెందిన ప్రొఫెసర్ మైఖేల్ ఇ. పోర్టర్ మరియు డాక్టర్ క్రిస్టియన్ కెటెల్స్, డాక్టర్ బిబేక్ దేబ్రాయ్, అమితాబ్ కాంత్ మరియు సంజీవ్ సన్యాల్ ప్రసంగించనున్నారు. ఈ విడుదలలో చొరవలో భాగంగా ఏర్పాటైన స్టేక్‌హోల్డర్ గ్రూప్ సభ్యుల ప్యానెల్ చర్చ కూడా ఉంటుంది. ప్యానెల్‌లో హరి మీనన్, డైరెక్టర్ ఇండియా కంట్రీ ఆఫీస్, బీఎంజీఎఫ్; రవి వెంకటేశన్, గ్లోబల్ ఎనర్జీ అలయన్స్ ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్ చైర్మన్; గురుచరణ్ దాస్, రచయిత; సుమంత్ సిన్హా, ఛైర్మన్ ఢ ఎండీ, రెన్యూ పవర్ మరియు ఇతరులు ఉండనున్నారు.

భారత్‌ఏ100 కోసం పోటీతత్వ రోడ్‌మ్యాప్ ప్రొఫెసర్ మైఖేల్ ఇ. పోర్టర్ అభివృద్ధి చేసిన ఫ్రేమ్‌వర్క్‌పై ఆధారపడింది. భారత్‌ఏ100 అనేది మన దేశం యొక్క శతాబ్ది సంవత్సరానికి సంబంధించిన ప్రయాణానికి ఒక రోడ్‌మ్యాప్, ఇది మన దేశం కోసం మీరు వివరించిన విస్తారమైన సామర్థ్యాన్ని మరియు భారీ ఆశయాలను సాకారం చేసుకోవడానికి అవసరమైన దశలను గుర్తిస్తుంది. 2047 నాటికి భారతదేశం అధిక-ఆదాయ దేశంగా అవతరించే మార్గాన్ని తెలియజేయడానికి, మార్గనిర్దేశం చేయడానికి రోడ్‌మ్యాప్ వివరిస్తుంది. ఇది సామాజిక పురోగతి మరియు భాగస్వామ్య శ్రేయస్సులో పొందుపరిచిన సుస్థిరత మరియు స్థితిస్థాపకత దిశలో భారతదేశ ఆర్థిక వ్యవస్థను మరింత ముందుకు తీసుకెళ్లడానికి విధాన లక్ష్యాలు, సూత్రాలు ప్రతిపాదిస్తుంది. భారతదేశ ప్రస్తుత ఆర్థిక స్థితి మరియు పోటీ ప్రయోజనాలను క్షుణ్ణంగా పరిశీలించడంపై ఆధారపడిన ప్రాధాన్య కార్యక్రమాల సమగ్ర ఎజెండాను రోడ్‌మ్యాప్ అందిస్తుంది. ఇటీవలి సంవత్సరాలలో మీ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన అనేక సంస్కరణల ఆధారంగా, భారతదేశం ఇప్పుడు ఏ చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి మరియు ఈ చర్యలను సమర్థవంతంగా అందించడానికి ఎలా నిర్వహించాలి అనే రెండింటినీ ఇది సూచిస్తుంది.

భారతదేశ వృద్ధిని మరింత ముందుకు నడిపించడానికి, దీర్ఘకాలికంగా దానిని కొనసాగించడానికి పోటీతత్వ విధానం భారతదేశ ఆర్థిక మరియు సామాజిక విధానానికి మూలస్తంభంగా ఉపయోగపడుతుందనీ కూడా ఈ పత్రం చెబుతుంది.

విడుదల కార్యక్రమం ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ (ఎఢ ఔఅం), జనపథ్, న్యూఢిల్లీలో ఉదయం 11:00 గంటలకు జరుగుతుంది. యూట్యూబ్ లో ఈ కార్యక్రమాన్ని లిలిలి.జనీబీబీఎవ.ఇనీఏ/జీటీబిష్ట్రబజీబబీటీజీ లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చు.

# గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అరూరి



వరంగల్, ఆగష్టు 26: హాసన్ పర్తి మండలం మల్లారెడ్డిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సిద్దాపూర్ లో 40లక్షల రూపాయలతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జిల్లా రైతు బందు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలితా యాదవ్, ఎంపిపి కేతపాక సునీత రాజు, జడ్పిటిసి రేణుకుంట్ల సునీత ప్రసాద్, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, మండల రైతు బందు సమితి అధ్యక్షులు అంచూరి విజయ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సండ్ర



ఖమ్మం, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు అందుతున్న ప్రభుత్వ పథకాలను నేరుగా వారి వద్దకే వెళ్లి అందజేయాలని గ్రామాల్లో చెక్కుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం పెనుబల్లి మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామం నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రామచంద్రపురం తో పాటు, భువన్నపాలెం, పార్థసారథిపురం, లింగగూడెం, ఉప్పలచిలక, ఎడ్లబంజర గ్రామంలో మంజూరైన ఆసరా పెన్షన్లదారులకు పెన్షన్ కార్డులను, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకున్న బిల్లులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, పేదింటి ఆడబిడ్డల పెళ్లి కానుక రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులతో పాటు తన సొంత ఖర్చులతో ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ..... తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా చూస్తూ విద్య, వైద్యము, ఇలా ఏ రంగాన్ని కూడ విశ్రమించకుండా అన్ని రంగాలను సమదృష్టితో చూస్తూ తెలంగాణను భారతదేశానికి దిక్సూచిగా మలుస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పదివేల మట్టి వినాయకుల పంపిణీ



కరీంనగర్ , ఆగష్టు 26: కరీంనగర్ ప్రతిమ మల్టీ ఫ్లెక్స్ లో శుక్రవారం పదివేల మట్టి వినాయకులను పంపిణీ చేశారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లానింగ్ కమిటీ ఉపాధ్యక్షులు బోయిన్ పల్లి వినోద్ కుమార్ స్వయంగా పదివేల మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# డీఆర్డీవో చైర్మన్ సతీష్ రెడ్డికి కీలక బాధ్యతలు.. కేంద్ర రక్షణ మంత్రి సలహాదారుగా నియామకం

హైదరాబాద్, ఆగష్టు 26: రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్డీవో) ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న తెలుగు బిడ్డ జి. సతీష్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. డిఆర్డీవో కొత్త ఛైర్మన్‌గా ప్రముఖ శాస్త్రవేత్త సమీర్ వి. కామత్ బాధ్యతలు చేపట్టనున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని రక్షణ పరిశోధన, అభివృద్ధి శాఖ కార్యదర్శిగా నియమితులైన కామత్ డిఆర్డీవో ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. ఇప్పటి వరకు ఆ పదవిలో సతీష్ రెడ్డి బాధ్యతలు నిర్వహించారు. కామత్‌కు 60 ఏళ్ళు వచ్చేవరకు లేదా తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని డిఆర్డీవో వెల్లడించింది.

దేశంలోని అగ్రశ్రేణి రక్షణ శాస్త్రవేత్తగా సతీష్ రెడ్డి పేరొందారు. అగ్ని, పృథ్వీ, ఆకాశ్ వంటి క్షిపణి వ్యవస్థల కోసం, నావిగేషన్, ఏవియానిక్స్ డిజైన్ రూపొందించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 2018లో సతీష్ రెడ్డి డిఆర్డీవో ఛైర్మన్‌గా నియమితులయ్యారు. 2020లో కేంద్రం ఆయన పదవీకాలాన్ని రెండేళ్ళ పొడగించింది. గడవు పూర్తి కావడంతో సతీష్ రెడ్డిని కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# జగన్ పాలనలో మళ్లీ ఫ్యాక్షనిజం : యనమల

అమరావతి, ఆగష్టు 26: ఆంధ్రప్రదేశ్‌లో అరాచక పాలన కొనసాగుతుందని, జగన్ పాలనలో మళ్లీ ఫ్యాక్షనిజం, రౌడీయిజం పెరిగిపోతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు ఆరోపించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలో నిర్వహి స్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాడులు చేయడం పిరికిపంద చర్యని పేర్కొన్నారు.

ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ , ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి జగన్ ముస్సోలినిని మరిపిస్తున్నారన్నారు. ఇటలీలో ముస్సోలినికి పట్టిన గతే ఏపీలో జగన్‌కు పట్టబోతుందని వెల్లడించారు. ప్రజల్ని గుప్పిట్లో పెట్టుకుందామన్న నియంతలు, రౌడీలు కాలగర్భంలో కలిసిపోయారని చరిత్ర చెబుతోందని యనమల అన్నారు.

రాష్ట్రంలో పోలీసుల ఏకపక్ష వైఖరి సరికాదని, వైసీపీకి వంతపాడుతున్న పోలీసులకు భవిష్యత్‌లో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. 151 సీట్లు గెలిచామన్న గర్వంతో నియంతృత్వంగా వ్యవహరిస్తున్న జగన్‌కు వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా దక్కదని అన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆవరణలో మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగారిలయన్స్ ట్రెండ్ వారి సౌజన్యంతో 3 నుండి10 వ తరగతుల విద్యార్థుల కోసం చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతిప్రదానం చేశారు. అనంతరం ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీసన్నిధి వెంకటకృష్ణ , ప్రిన్సిపల్ శ్రీ కళ్యాణ్ కుమార్ మదర్ థెరిసా జీవితంలోని కొన్ని ముఖ్యసంఘటనలనుస్పృశిస్తూ, ఆమె గొప్పతనాన్ని తెలియజేసే ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలోస్కూల్ ఇంఛార్జ్ అనిల్ ఉపాధ్యాయులు బృందం,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# బాన్సువాడ అభివృద్ధి సృష్టికర్త స్పీకర్ పోచారం : మంత్రి వేముల



కామారెడ్డి, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ అభివృద్ధి సృష్టికర్త అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బీర్కూరు మండల కేంద్రం సమీపంలోని మంజీర నదిపై రూ. 48.50 కోట్లతో నూతనంగా నిర్మించిన హైలెవల్ వంతెనను స్పీకర్ పోచారంతో కలిసి మంత్రి ప్రారంభించారు.

అనంతరం బీర్కూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ..స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభవృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని మంత్రి అన్నారు. మోదీ మాటలు తప్ప దేశాభివృద్ధికి చేసింది ఏమీ లేదని విమర్శించారు.

బీజేపీలో చేరకుంటే ఈడీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, బీజేపీలో చేరితే అన్ని కేసులు మాఫీ అవుతున్నాయని విమర్శించారు. ఎమ్మెల్సీ కవితపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, బీజేపీ అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు.

వారి దుర్మార్గాలను కచ్చితంగా ప్రజల పక్షాన ప్రశ్నిస్తామని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఆర్డీవో రాజా గౌడ్ పాల్గొన్నారు.

# డివైడర్ ను ఢీకొట్టిన స్కూల్ బస్సు- తప్పిన ప్రమాదం



అమరావతి, ఆగష్టు 26: ఏపీలోని నంద్యాల జిల్లాలోని తమ రాజు పల్లె సమీపంలో మూలమెట్ట పెద్దమ్మ తల్లి యూటర్న్ వద్ద విజయానికేతన్ స్కూల్ బస్సు డివైడర్ ను ఢీకొట్టింది. ఆ సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులున్నారు. ఎలాంటి ప్రమాదం లేకపోవడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన అనంతరం చిన్నారులను ఇళ్ళకు తిరిగి పంపించేశారు. బస్సు డివైడర్ ను ఢీకొట్టడంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురవగా.. విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందారు. ఈ సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# వారి కలయికతో చంద్రబాబులో వణుకు మొదలు : మంత్రి రోజా

అమరావతి, ఆగష్టు 26: బీజేపీ నాయకుడు, కేంద్రమంత్రి అమిత్ షాతో జూనియర్ ఎన్టీఆర్ భేటీ తరువాత టీడీపీ అధినేత చంద్రబాబులో వణుకు మొదలైందని ఏపీ పర్యాటక శాఖ మంత్రి రోజా ఆరోపించారు. పశ్చిమగోదావరిలోని రాజమండ్రిలో ఇవాళ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మీడియాతో మాట్లాడారు. ఏపీ సీఎం రాష్ట్రంలో చేపట్టే కొత్త కార్యక్రమాలను చూ సి తట్టుకోలేక వాటిని భగ్నం చేసేందుకు ఏదో ఒక నాటకం ఆడుతున్నారని విమర్శించారు.

ఫేక్ వీడియోతో ప్రభుత్వంపై , వైసీపీ నాయకులపై దుష్ప్రచారం చేసిన చంద్రబాబు కుప్పంలో వైసీపీ దాడులకు పాల్పడిందని కొత్త డ్రామా ఆడుతున్నారడని అన్నారు. కుప్పం నియోజక వర్గంలో చంద్రబాబును ప్రజలు నమ్మడం లేదని, అతని పతనం తప్పదని పేర్కొన్నారు.

# మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తొలి దివ్యాంగ్ పార్క్ ఏర్పాటు

న్యూఢిల్లీ,ఆగష్టు 26: రాష్ట్రీయ వయోశ్రీ యోజన (ఆర్‌వివై పథకం) కింద వయోవృద్ధులకు, భారత సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన ఎడిఐపి పథకం కింద దివ్యాంగులకు తోడ్పాటు, సహాయ పరికరాల పంపిణీ కోసం నాగ్‌పూర్ జిల్లా పరిపాలన శాఖ, నాగ్ పూర్ మునిసిపల్ కార్పొరేషన్ (ఎన్‌ఎంసి), ఎఎల్‌ఐఎంసిఒతో కలిసి సామాజిక న్యాయం, సాధికారత విభాగం సామాజిక అధికారత శిబిర్‌ను నాగ్‌పూర్ (మహారాష్ట్ర)లోని రేషిమ్‌బాగ్ మైదానంలో శుక్రవారం నిర్వహించింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రి శ్రీనితిన్ గడ్కరీ, పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన దివ్యాంగులకు, సీనియర్ సిటిజెన్లకు భిన్న సహాయక పరికరాలను, ఎయిడ్స్‌ను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ సమక్షంలో అందచేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకం కింద రూ. 3483.00 లక్షల విలువైన మొత్తం 241200 సహాయ పరికరాలను ఉచితంగా 27356 మంది సీనియర్ సిటిజెన్లకు, 7780 మంది దివ్యాంగ లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలోని బలహీన వర్గాలకు చెందిన వ్యక్తికి, వరుసలో చిట్ట చివర ఉండే వ్యక్తికి ప్రభుత్వ పథక లబ్ధి చేకూర్చడం ద్వారా వారిని సాధికారం చేయడం మన ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ అన్నారు. తన మంత్రిత్వ శాఖ పరిధిలోని సామాజిక సంక్షేమ పథకాలను నాగ్‌పూర్ నగరంలో అమలు చేస్తున్నందుకు కేంద్ర సామాజిక న్యాయం �\ సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్‌కు ఆయన తన కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమానికి హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తొలి దివ్యాంగ్ పార్క్ ను ఏర్పాటు చేసేందుకు తమ మంత్రిత్వ శాఖ సాధ్యమైనంత తోడ్పాటునందించనుందని, ఈ దిశగా త్వరలోనే పని ప్రారంభం కానుందని డాక్టర్ విరేంద్ర కుమార్ ప్రకటించారు. దివ్యాంగులకు సెన్సరీ గార్డెన్ (సంవేదనాత్మక తోట), టెక్స్‌టైల్ పాత్‌వే టచ్ (మార్గంలో తివాచీ పరిచిన భావన), స్మెల్ గార్డెన్ (సువాసనలు పీల్చగల), నైపుణ్యాల శిక్షణా సౌకర్యం, పునరావాస కేంద్రం, క్రీడలు ఉ ఇన్ఫోటైన్‌మెంట్ తదితర భిన్న సౌకర్యాలు ఉంటాయి.

నాగ్‌పూర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో భిన్న ప్రదేశాలలో నాగ్‌పూర్ జిల్లా పరిపాలనా యంత్రాంగం, ఎన్ ఎంసితో కలిసి ఎఎల్ ఐ ఎంసిఒ నిర్వహించిన అసెస్‌మెంట్ శిబిరాలలో పాల్గొని నమోదు చేసుకున్న గుర్తించిన సీనియర్ సిటిజెన్లకు ఉ దివ్యాంగ లబ్ధిదారులకు భిన్నరకాలైన సహాయక పరికరాలను దశలవారీగా అందచేస్తారు. లబ్ధిదారుల గుర్తింపు కోసం ఈ అసెస్‌మెంట్ శిబిరాలను ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మే వరకు నిర్వహించారు. రేషింబాగ్ మైదానంలో నిర్వహించిన ప్రారంభ పంపిణీ శిబిరంలో రూ. 919.00 లక్షలు మొత్తం 68683 సహాయక పరికరాలను దక్షిణ నాగ్‌పూర్ కు చెందిన 9018 మంది ముందుగా గుర్తించిన లబ్ధిదారులకు (8164 సీనియర్ సిటిజెన్లు, 854 దివ్యాంగులకు) పంపిణీ చేయనున్నారు.

దక్షిణ నాగ్‌పూర్‌లో గుర్తించిన లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న సహాయక పరికరాలలో 30 మోటార్ త్రిచక్రవాహనాలు, 98 ద్విచక్రవాహనాలు, 1530 చక్రాల కుర్చీలు, 305 క్రచ్‌లు, 6488 చేతికర్రలు, 21 బ్రెయిలీ కిట్లు, 75 బ్రెయిలీ కేన్‌లు, 09 రోలాటర్‌లు ( చక్రాలు కలిగిన ప్రత్యేక వాకర్లు), 4166 వినికిడి మెషిన్లు, 102 ఎంఎస్‌ఐఇడి కిట్లు, 11 సి.పి. కుర్చీలు, 64 స్మార్ట్ ఫోన్లు, 6436 సెర్వికల్ కాలర్లు (మెడ చుట్టూ వేసుకునే పట్టీ), 211 కాలిపర్లు (పెట్టుడు కాలు)తో పాటు సీనియర్ సిటిజెన్లకు ఉద్దేశించిన పరికరాలలో 13 ఫుట్ కేర్ యూనిట్లు, 1585 ట్రైపాడ్లు (మూడు కాళ్ళున్న చేతికర్రలు)1247 స్పైనల్ సపోర్ట్ (వెన్నుముకకు మద్దతుగా ఉండే పట్టీలు), 8107 ఎల్‌ఎస్ బెల్టులు (నడుముకు కట్టుకునే బెల్టులు), 213 కమోడ్ కలిగిన చక్రాల కుర్చీలు, 7677 కమోడ్ కలిగిన చైర్ స్టూళ్ళు, 7855 సిలికాన్ ఫోం కుషన్, 03 సీటుతో కూడిన చేతికర్రలు, 581 వాకర్లు, 4763 కళ్ళజోళ్ళు, 16168 నీ బ్రేసెస్ (మోకాలికి కట్టుకునే పట్టీలు), 935 డెంచర్లు (కట్టుడు పళ్ళు) ఉన్నాయి. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం ఉ సాధికారత విభాగం అదనపు కార్యదర్శి శ్రీ సురేంద్ర సింగ్, నాగ్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్‌ఎంసి) కమిషనర్ శ్రీ బి. రాధాకృష్ణన్, నాగ్‌పూర్ ఎన్‌ఎంసి డిప్యూటీ కమిషన్ శ్రీ విజయ్ హుమ్నే, నాగ్‌పూర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ విపిన్ ఇంతన్‌కార్, నాగ్‌పూర్ జిల్లా పరిషత్ సిఇఒ శ్రీ యోగేష్ కుంభేజ్‌కర్, మున్సిపల్ కార్పొరేషన్‌కు, ఎఎల్‌ఐఎంసిఒకు చెందిన సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు : మంత్రి గంగుల



కరీంనగర్ , ఆగష్టు 26: సీఎం కేసీఆర్ పెద్దపల్లి జిల్లా పర్యటన కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ నెల 29న ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే బహిరంగ సభా స్థలిని శుక్రవారం మంత్రి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 29న ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం, టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారన్నారు. అనంతరం లక్ష మందితో నిర్వహించే బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని మంత్రి తెలిపారు.

ముఖ్యమంత్రి సభ కోసం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, సుంకె రవి శంకర్, రాకేష్, బాలమల్లు, గ్రంథాలయ చైర్మన్స్ రఘువీర్‌సింగ్, రవీందర్ రెడ్డి, హరి శంకర్, సూరి పాల్గొన్నారు.

# పేదలకు అన్నం పెట్టే అన్నాక్యాంటిన్ ధ్వంసం చేయడం దారుణం.. టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి, ఆగష్టు 26: కుప్పం చరిత్రలో ఇదొక బ్లాక్ డే అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో రెండో రోజు పర్యటిస్తున్న చంద్రబాబు అన్నా క్యాంటీన్ వద్ద మాట్లాడారు. కుప్పం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వారితో కలిసి అక్కడే భోజనం చేశారు. వైసీపీ కార్యకర్తల దాడిలో గాయపడిన టీడీపీ కార్యర్తలను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. దీనికి ముందు కుప్పంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు మాట్లాడారు. అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌ను ధ్వంసం చేయడం నీచమన్నారు. వీధికొక రౌడీని తయారు చేసి ప్రజలపైకి ఉసిగొల్పుతున్నారన్నారు.

పోలీసులు సరిగా ఉండి ఉంటే అన్నా క్యాంటీన్ ను ఇలా ధ్వంసం చేసేవారా అని ప్రశ్నించారు. ఎస్పీ ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మా వాళ్లు కూడా దాడులకు దిగితే ఏం చేస్తారని ప్రశ్నించారు. మీకు 60 వేల మంది పోలీసులు ఉంటే మాకు 60 లక్షల మంది కార్యకర్తలు ఉన్నారన్నారు. పక్కనే పోలీస్ స్టేషన్ ఉన్నా దాడి చేశారంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. అన్నా క్యాంటీన్ పై దాడి చేసిన వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లకుండా ఇంటికి తీసుకువెళతారా? మూడేళ్లుగా జరుగుతున్న గ్రానైట్ అక్రమాలను ప్రశ్నించి అడ్డుకున్నాం. బియ్యం అక్రమ రవాణాను అడ్డుకున్నాం. మూడేళ్లలో అనేక చోట్ల నా పర్యటనలకు అడ్డంకులు సృష్టించారు. కోర్టు కూడా చీవాట్లు పెట్టింది? అప్పుడే పోలీసు వ్యవస్థ చచ్చిపోయింది తమ ఇంటికి వచ్చిన రౌడీలకు ప్రమోషన్ ఇచ్చి జగన్ మంత్రులను చేశారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి దాడులకు టీడీపీ భయపడేది లేదన్నారు. పోలీసుల దాడిలో గాయపడ్డ కార్యకర్తను ప్రజలకు, మీడియాకు చూపించి ప్రశ్నించారు టీ-డీపీ అధినేత. వైసీపీ, పోలీసులపై న్యాయ పరంగా పోరాడుతా రాజకీయంగా కూడా పోరాడుతానన్నారు. కొందరు. పోలీసుల కంటే బ్రిటిష్ వాళ్లే నయమనిపించిందన్నారు. వైసీపీ పతనం నేటి నుంచి ప్రారంభమైందన్నారు. కుప్పం నుంచి ధర్మపోరాటానికి నాంది అన్నారు. కుప్పంలో నేడు సిగ్గు లేకుండా ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు స్కూళ్లు మూసి వేశారు. ఏంటి ఇవన్నీ అని ప్రశ్నించారు. తన శైలికి భిన్నంగా ఇకపై కఠినంగా వెళ్లాల్సిన అవసరం ఉందని అందుకే ఇలా మట్లాడాల్సి వస్తున్నదన్నారు. ఎక్కువ కాలం తమ కార్యకర్తలను కట్టడి చెయ్యడం కూడా సాధ్యం కాదన్నారు. వైసీపీ వాళ్లు కూల్చిన దగ్గరే అన్నా క్యాంటీ-న్ లో భోజనం పెడుతున్నానన్నారు. ఈ సారి తమపై దాడి జరిగితే.వాళ్ల ఇంటికి వెళ్లి కొడతామన్నారు. అన్నా క్యాంటీ-న్ ఇక్కడే కొనసాగుతుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీకి మరో ఐదుగురు రాజీనామా



న్యూఢిల్లీ,ఆగష్టు 26: జమ్మూకశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గులాం నబీ ఆజాద్ రాజీనామా చేసిన తర్వాత మరో ఐదుగురు నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడారు. గులాం మహ్మద్ సరూరీ, హాజీ అబ్దుల్ రషీద్, మహ్మద్ అమీన్ భట్, గుల్జార్ అహ్మద్ వాని, చౌదరి అక్రం మహ్మద్ రాజీనామా చేశారు. తామంతా గులాం నబీ ఆజాద్‌కు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని స్పష్టం చేశారు.జమ్మూకశ్మీర్ మాజీ సీఎం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గులాం నబీ ఆజాద్.. పార్టీకి చెందిన అన్ని పోస్టుల నుంచి తప్పుకుంటున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీకి అయిదు పేజీల లేఖను ఆయన రాశారు. పార్టీలో సంప్రదింపుల ప్రక్రియ లేకుండాపోయిందని ఆజాద్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ వైస్ ప్రెసిడెంట్ అయ్యాక పార్టీ నాశనమైనట్లు ఆయన తెలిపారు.

# కొత్తగూడెం ఓఎస్డి గా సాయి మనోహర్ బాధ్యతలు స్వీకరణ



భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 26 (నేటినిజం ప్రతినిధి) :తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం ఓఎస్డిగా టి.సాయి మనోహర్ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ ని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

వరంగల్ జిల్లాకు చెందిన టి.సాయి మనోహర్ 1996 బ్యాచ్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా భర్తీ అయ్యి అనంతరం 2007 సంవత్సరంలో ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది కరీంనగర్ జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. 2013లో డిఎస్పీగా ప్రమోషన్ పొంది హైదరాబాద్ మరియు మహబూబ్ నగర్ జిల్లాలో పని చేశారు. ఇటీవల అడిషనల్ ఎస్పీ గా పదోన్నతి పొంది తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం ఓఎస్డీ గా శుక్రవారం భాద్యతలు స్వీకరించారు.

# సీఎం కేసీఆర్, అల్లం చిత్ర పటాలకు పాలాభిషేకం

- ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

- టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ



ఖమ్మం, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): ఏళ్లతరబడి పెండింగ్ లో ఉన్న జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల సమస్యను సీఎం కేసీఆర్, టీయూడబ్ల్యూజె నాయకత్వం చేసిన కృషివల్లే సుప్రీంకోర్టు జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ పేర్కొన్నారు. ఖమ్మంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్, ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ అల్లం నారాయణకు, యూనియన్ గౌరవ సలహాదారు ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి జర్నలిస్టులు అభినందనలు తెలిపారు. సుప్రీంకోర్టులో ఉన్న కేసును ఎలాగైతే పరిష్కారం చేశారో ఆ విధంగానే జిల్లాలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎలాగైతే ముందుండి ఉద్యమం నడిపారో ఆ విధంగానే అల్లం నారాయణ, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ లు సీఎం కేసీఆర్ చొరవతో సుప్రీంకోర్టు ధర్మాసనం ముందు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ఆవశ్యకతను తెలియజేశారని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూయుజే (టీజేఎఫ్) ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రాజు, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు చిర్రా రవి, కొత్త యాకేశ్, శెట్టి రజినీకాంత్, గుద్దేటి రమేష్,

మందడపు రమణ, అమరవరపు కోటేశ్వరరావు, కెవి, ముత్యాల కోటేశ్వరరావు, సంతోష్, బండి కుమార్, కొరకొప్పుల రాంబాబు, కంచర్ల శ్రీనివాస్, చక్రవర్తి, తిరుపతిరావు, గోపి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ప్రధాని పీవీ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్, ఆగస్టు 26: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహ నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన నిర్మల్ పట్టణం శాంతినగర్ చౌరస్తాలో చేపట్టిన పీవీ విగ్రహ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విగ్రహ నిర్మాణ పనులు నాణ్యత విషయంలో రాజీ పడకుండా సకాలంలో పూర్తి చేయాలన్నారు. విగ్రహ నిర్మాణానికి ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# 10 రోజుల లోగా తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తి కావాలి..!

## -- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.



సంగారెడ్డి,ఆగస్టు 25 (నేటి నిజం ప్రతినిధి) గురువారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.ఎల్.పి. ఓ లు,ఆర్.డి. ఓ లు,ఎంపీఓలతో పారిశుధ్య నిర్వహణ,డంపింగ్ యార్డులు,వైకుంత దామాలు,ప్లాంటేషన్,పల్లె ప్రకృతి వనాలు,నర్సరీలు,తెలంగాణా క్రీడా ప్రాంగణాలు, చార్జ్డ్ అకౌంట్స్, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో పల్లె ప్రగతి ప్రస్ఫుటంగా కనిపించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని విషయాలపై ప్రజలను చైతన్య పరచాలని ఎంపిఓలకు సూచించారు అహ్లాద , ఆరోగ్యకరమైన వాతావరణము ఉండాలని తెలిపారు.

ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించాలని, పొడి చెత్తను గ్రామపంచాయతీ వారిగా ఏజెన్సీ తో అగ్రిమెంట్ చేసుకుని అమ్మాలని, తడి చెత్తను సెగ్రికేషన్ చేసి కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం సెగ్రిగేషన్ జరగాలని చెప్పారు. గ్రామంలో ఎక్కడ చెత్త కనిపించరాదన్నారు. చెత్త నుండి ఆదాయం వచ్చేలా ప్రణాళిక చేయాలని ఎంపీఓ లకు సూచించారు. డంపింగ్ యార్డ్ లన్నింటికి బయో ఫెన్సింగ్ చేయాలని, సెగ్రిగేషన్ షెడ్డులు వినియోగం లోకి రావాలని సూచించారు.

దాతల సహకారంతో నాలుగు లేదా ఐదు గ్రామ పంచాయతీలకు కలిపి ఒక బాడీ ఫ్రీజర్ ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి వైకుంఠధామంలో వైకుంఠ రథం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైకుంఠధామం కాంపౌండ్ వాల్ పై స్లోగన్స్ రాయించాలన్నారు.

తెలంగాణ క్రీడా ప్రాంగణాలు 10రోజులు లోగా పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పల్లె ప్రకృతి వనంలో గ్యాప్స్ ఫిల్ చేయాలని, మొక్కలు నాటడానికి గ్రామపంచాయతీ నర్సరీలలో మొక్కలు సిద్ధంగా ఉండా లన్నారు. వర్షాలు పడుతున్నందున అన్ని గ్రామ పంచాయతీలలో వీలైనంత ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం మూడు కిలోమీటర్ల మేర మొక్కలు నాటాలని తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామపంచాయతీలో పది మొక్కలు షాపుల ముందు నాటాలని, షాపు యజమానులే సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఏ పనులలోను నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.

ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రాజశ్రీ షా , డిపిఓ సురేష్ మోహన్, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, డి ఎల్ పి ఓ లు, ఎంపీ ఓలు పాల్గొన్నారు.




# ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల

- మంత్రి పువ్వాడ స్వీయ నేతృత్వంలో నిర్మాణ పనులు పూర్తి
- ఈ ఏడాది నుండే తరగతులు నిర్వహణకు ఏర్పాటు పూర్తి
- అతి త్వరలో 150 సీట్లతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాలలో తరగతులు
- ఫలించిన మంత్రి పువ్వాడ సుధీర్ఘ కల
- జిల్లా ప్రజల తరుపున సీఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 26 (నేటినిజం ప్రతినిధి) :విద్యను బలోపేతం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు నిర్ణయాల పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి పేదవాడికి ఉచితంగా కార్పొరేట్ కు ధీటుగా విద్యా, వైద్యం అందించాలనే దృఢసంకల్పంతో విద్యను, వైద్యాన్ని బలోపేతం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్,

అందులో భాగంగానే ప్రతి సామాన్యుడు ఉన్నత విద్యను అభ్యసించాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనే ఆకాంక్షతో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరు చేశారు.

అయితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మొదటి విడతలో మెడికల్ కళాశాల మంజూరు అయిన నేపథ్యంలో ఆయా కళాశాల నిర్మాణ పనులు పూర్తి చేసుకుంది.

ముఖ్యమంత్రి కేసీఆర్ అభీష్టం మేరకు జిల్లాల్లో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నేషనల్ మెడికల్ కమిషన్ (నేషనల్ మెడికల్ కమిషన్) ఇప్పటికే ఆమోదం తెలిపింది.

కొత్తగూడెం మెడికల్ కాలేజీలో 150 సీట్లతో వైద్య విద్యను సామాన్యులకు మరింత చేరువ చేసింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.

దీంతో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమయ్యేందుకు మార్గం సుగమం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు రెండు మెడికల్ కళాశాలలు మంజూరు కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కళాశాల భవనం, ఇతర సముదాయాలు పూర్తి చేసుకున్నారు.

నిబంధనల మేరకు కాలేజీకి అవసరమైన మౌలిక సౌకర్యాలు, లాబొరేటరీ, లైబ్రరీ, హాస్టల్స్, సౌకర్యాలు, ఫ్యాకల్టీ, అనుభవం, పబ్లికేషన్స్, హాస్టల్ భవనం, నర్సింగ్ అండ్ పారా మెడికల్ సిబ్బంది వంటి సౌకర్యాలను ది మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు (ఎంఏఆర్‌బీ) పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది.

మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్వీయ పర్యవేక్షణలో పూర్తి స్థాయిలో కళాశాలలకు, విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను అధికారులు సమకూర్చారు.

మెడికల్ కళాశాల నిర్మాణ పనులలో కృషి చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాల ఇస్తానని ఇచ్చిన హామీ




మేరకు సీఎం కేసీఆర్ చేసి నిరూపించారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

గిరిజనులు అత్యధికంగా ఉన్న కొత్తగూడెం జిల్లాకు సైతం మెడికల్ కళాశాల మంజూరు చేసి సామాన్యులకు కూడా వైద్య విద్యను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు కి జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# గణేష్ మండపాల విద్యుత్ మైక్ పర్మిషన్ చార్జీలను పువ్వాడ ఫౌండేషన్ చెల్లిస్తుంది : సుడా చైర్మన్

## - ఖమ్మం నగరంలో మట్టి విగ్రహాల ప్రతిష్టించండి : ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ



ఖమ్మం, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో ఆగస్టు 31 వినాయక చవితి మొదలుకొని సెప్టెంబర్ 10 గణేష్ నిమజ్జనం వరకు గణేష్ ఉత్సవాలు జరగనున్నాయని శుక్రవారం ఖమ్మం నగరంలోని వర్తక సంఘం నందు స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరై ఖమ్మం నగరంలో సృష్టించనున్న గణేష్ మండప నిర్వహణ సంబంధించి ప్రభుత్వ అధికారులు పలు సూచనలు చేశారు.

సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఏటా లాగానే ఈ ఏడాది కూడా ఖమ్మం నగరంలోని గణేష్ మండపాల విద్యుత్ వినియోగ చార్జీలను మరియు మైక్ పర్మిషన్ చార్జీలను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పువ్వాడ ఫౌండేషన్ ద్వారా చెల్లిస్తారని వారు తెలిపారు.

గణేష్ మండప నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని, కరెంటు తీగల కింద మండపాన్ని ఏర్పాటు చేయొద్దని లైన్ మెన్ కి తెలియజేస్తే వారే తాత్కాలిక కనెక్షన్ ఇస్తారని వారు తెలిపారు.

నిమజ్జనం శోభాయాత్ర కూడా ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని వారు కోరారు.

ఖమ్మం నగర మేయర్ పూనకొల్లు నీరజ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో పర్యావరణహితంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని ప్రతి ఒక్కరు కూడా మట్టి విగ్రహాలని ప్రతిష్టించి ఆదర్శంగా నిలవాలని వారు కోరారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టవలసిన శానిటేషన్ కార్యక్రమాలు మరియు రోడ్డు మరమ్మత్తులు మరియు రోడ్లకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలని తొలగిస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్తంభాద్రి ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి, కన్వీనర్ కన్నం ప్రసన్న కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లిక అంజయ్య, కోశాధికారి ములుగుండ్ల శ్రీహరి, ఉపాధ్యక్షులు డౌలే సాయికిరణ్, మంత్రి వి.ఏ చిరుమామిళ్ల రవి కిరణ్, కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్రావు, నాయకులు వేల్పుల సుధాకర్, పోతుల చంద్రశేఖర్, నాయకులు ధనాల శ్రీకాంత్, గజ్జల వెంకన్న, రవినాయక్, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, రామ్మోహన్ బొజెడ్ల, తోటరామారావు, వంగాల వెంకట్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆహ్వానించిన మంత్రి జగదీష్ రెడ్డి



నల్లగొండ, ఆగష్టు 26: టీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా జిల్లాలోని నాంపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఆయన అనుచరులు టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.

వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..నమ్మిన పార్టీని, నమ్ముకున్న ప్రజలను అమ్ముకోవడం కోమటిరెడ్డి బ్రదర్స్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలోను వీరు మోసాలకు పాల్పడ్డారన్నారు.

కడపకు నీటిని తరలిస్తుంటే వైఎస్‌కు వంత పాడారని గుర్తు చేశారు. రాజీనామా చేస్తే ఉప ఎన్నికలే వస్తాయి. అభివృద్ధి కోసమైతే మీ సహచరులు ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. కాంట్రాక్టుల కోసమే రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారని విమర్శించారు.

మునుగోడు నియోజకవర్గ ప్రజల ఓట్లతోటే ఆయనకు రూ. 22,000 కోట్ల కాంట్రాక్టు వచ్చిందన్నారు. బీజేపీకి ఓటేస్తే మోటర్లకు మీటర్లు పెడుతారన్నారు. కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, నియోజకవర్గ టీఆర్ఎస్ ఇంచార్జి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, జడ్పీటీసీ ఏ.వీ రెడ్డి, ఎంపీపీ శ్వేతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తులు

మెదక్, ఆగష్టు 26: నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ లోని తెలంగాణ స్టడీ సర్కిల్ నందు జఖూఅ (అూయి-2023) నిర్వహించే సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రవేశ పరీక్ష కొరకు ఉచిత కోచింగు ఇవ్వనున్నదని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్/ప్రొఫెషనల్ డిగ్రీ చేసిన జిల్లాకు చెందిన ఎస్సి, ఎస్టీ, బి.సి., మైనారిటీ, ఖచిఆ అభ్యర్థులు ఉచిత కోచింగు కోసం సెప్టెంబర్ 7 లోగా www.tsstudycircle.co.in వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకోవలసిందిగా, వివరాలకు కార్యాలయ పనివేళలందు సంప్రదించవలసినదిగా ఆమె సూచించారు.

# ఏపీలో 1342 ఆలయాల నిర్మాణం : టీటీడీ ఈవో



తిరుపతి:, ఆగష్టు 26: శ్రీవాణి ట్రస్టు ద్వారా సనాతన హైందవ ధర్మ వ్యాప్తి, మత మార్పిడులను అరికట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మరో 1342 ఆలయాలు నిర్మించేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా సమరసత సేవా ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకున్నట్లు టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుపతి శ్రీ పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో సమరసత సేవా ఫౌండేషన్ తో ఎంవోయు చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ , శ్రీవాణి ట్రస్టు ద్వారా సమరసత సేవా ఫౌండేషన్ సహకారంతో మొదటి విడతలో రూ.25 కోట్లతో రాష్ట్రంలో టీటీడీ 502 ఆలయాలు నిర్మించిందన్నారు. మరో 1342 ఆలయాల నిర్మాణం కోసం సర్వే చేసి వివరాలు అందించామని చెప్పారు. 1342 ఆలయాల్లో మొదటగా 120 ఆలయాలను నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఆలయాల జాబితా, స్థల సేకరణ, ఆలయ కమిటీ ఏర్పాటు చేయడం పూర్తయిందన్నారు.

ఇప్పటివరకు శ్రీవాణి ట్రస్టుకు రూ.500 కోట్లకు పైగా విరాళాలు అందాయన్నారు. శ్రీవాణి ట్రస్టు విరాళాల ద్వారా ఆలయాల్లో అవసరమైన మరమ్మత్తులు, ధూప దీప నైవేద్యాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామ న్నారు. ఆరు నెలల కాలంలో ఈ ఆలయాల నిర్మాణం పూర్తి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీర బ్రహ్మం , సమరసత సేవా ఫౌండేషన్ ప్రతినిధి త్రినాథ్ పాల్గొన్నారు.

# అరబిందో ఫార్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు 800 సైకిళ్లు పంపిణీ

నారాయణపేట, ఆగష్టు 26: జిల్లా కేంద్రంలోని స్కిల్ సెంటర్‌లో రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ మొయినాబాద్, అరబిందో ఫార్మా వారి ఆధ్వర్యంలో 800 సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డీజీపీ, ప్రభుత్వ సలహాదారు అనురాగ్ శర్మ, అరబిందో ఫార్మా చైర్మన్ రఘునాథ్ కన్న, కలెక్టర్ హరిచందన, ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా అనురాగ్ శర్మ మాట్లాడుతూ.. గత ఏడాది నారాయణపేట జిల్లా కేంద్రంలో జాతీయ జెండా ఎగరవేయడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సమయంలో జిల్లా వెనుకబాటు తనాన్ని గుర్తించామన్నారు. ఆ రోజే నారాయణపేట జిల్లాకు ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

ఈ విషయాన్ని అరబిందో ఫార్మా చైర్మన్, మొయినాబాద్ రోటరీ క్లబ్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి సైకిళ్లను అందించాలని నిర్ణయించడం ఎంతో మంచి నిర్ణయమన్నారు.

సైకిళ్లను అందించడానికి ముందుకు వచ్చిన అరబిందో చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అనురాగ్ శర్మ ఆకాంక్షించారు.

# ఏపీలో ప్లాస్టిక్ బ్యానర్లు బ్యాన్ .. సీఎం జగన్



అమరావతి, ఆగష్టు 26: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్లాస్టిక్ బ్యానర్లు బ్యాన్ చేసినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. విశాఖపట్నం ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో 'పార్లే ఫర్ ది ఓషన్స్' సంస్థతో ఎంఓయూ సందర్భంగా.. ఆయన ప్రసంగించారు. కోస్టల్ బ్యాటరీ నుంచి భీమిలి వరకూ.. ప్లాస్టిక్ వ్యర్థాలను క్లీన్ చేశారు వలంటీర్లు. ఈ సందర్భాన్ని ప్రస్తావిస్తూ.. ఈరోజు విశాఖలో ప్రపంచంలోనే అతిపెద్ద బీచ్ క్లీనింగ్ కార్యక్రమం జరిగిందని సీఎం జగన్ చెప్పారు.

దాదాపు 76 టన్నుల ప్లాస్టిక్‌ను సముద్రం తీరం నుంచి తొలగించారు. భూమిపై 70 శాతం ఆక్సిజన్ సముద్రం నుంచే వస్తోంది. అందుకే సముద్రాన్ని కాపాడుకోవాలి. అలాగే ఏపీ తీరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులందరిదీ అని ఆయన పిలుపు ఇచ్చారు. పార్లే సంస్థ సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను బయటకు తీస్తుంది. రీసైకిల్ చేసి పలు ఉత్పత్తులు తయారు చేస్తుంది. అంతేకాదు.. పార్లే ఫ్యూచర్ ఇనిస్టిట్యూట్‌ను ఏపీలో ఏర్పాటు చేయనున్నారు అని సీఎం జగన్ వెల్లడించారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల బ్యాన్ తొలి అడుగుగా అభివర్ణించిన సీఎం జగన్.. 2027 కల్లా ఏపీని ప్లాస్టిక్ ఫ్రీ స్టేట్‌గా మారుస్తామని ప్రకటించారు.

# ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలి

## -జిల్లా ఎస్పీ రమణ కుమార్.



సంగారెడ్డి ఆగస్టు 25 (నేటి నిజం ప్రతినిధి) వినాయక చవితి పండగను పురస్కరించుకొని జిల్లాలో శాంతి భద్రతలను నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో పీస్ కమిటీ మీటింగ్ (శాంతిసమావేశం) ను జిల్లా కలెక్టర్ శరత్ , జిల్లా ఎస్పీ యం. రమణ కుమారు నిర్వహించారు.

రానున్న వినాయక చవితి పండగ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రమణ కుమార్ సూచించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం వివిధ మతాల మధ్య మతసామరస్యం నెలకొల్పడమేనని ఆయన తెలిపారు.

ఎలాంటి గొడవలకు తావులేకుండా, కుల-మతాలకు అతీతంగా శాంతియుతంగా పండుగను జరుపుకోవాలన్నారు. మొదటగా మనం అందరం భారతీయులం అనే విషయాన్ని మరిచిపోవద్దన్నారు. ఎవరైనా సంఘవిద్రోహశక్తులు మతపరమైన రెచ్చగొట్టే వాక్యాలు చేసిన, సామాజిక మాధ్యమాలమలో పోస్టులు చేసినా వారిపైన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ శ్రేయస్సుకోసం సంగారెడ్డి జిల్లా పోలీసు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. అత్యవసర ఆపద సమయంలో డయల్ 100కు తెలియజేయాలన్నారు. భద్రతాపరంగా పోలీసుశాఖ పూర్తి స్థాయిలో సంసిద్ధంగా ఉందన్నారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ఆయా ప్రాంతాలలో ఇన్స్పెక్టర్లు ముందుగానే శాంతి సమావేశం నిర్వావహించాలన్నారు.

ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణ, భద్రతకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎదుటివారి మనోభావాలను, సాంప్రదాయలను గౌరవించాలన్నారు. ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవరించినట్లైతే అట్టి వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తప్పవన్నారు. గత సంవత్సరం జరిగిన పొరపాట్లను అదిగమించి, ఈ సంవత్సరం గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. మండపాల నిర్మాణం అనేది విద్యుత్ తీగలకు, (ట్రాన్స్ఫార్మర్) లకు, దూరంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి , సంగారెడ్డి డిఎస్పీ రవీంద్రారెడ్డి, పఠాన్ చెరు డీఎస్పీ భీమ్ రెడ్డి, జహీరాబాద్ డీఎస్పీ రఘు, డీఎస్పీ బాలాజీ, జిల్లా నలుమూలల నుండి వచ్చిన వివిధ మతాలకు చెందిన మతపెద్దలు రాజకీయ నాయకులు జిల్లా ఇన్స్పెక్టర్స్, యస్.ఐ.లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వాలి

## -అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి



కరీంనగర్ , ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరు పర్యావరణ పరిపరక్షణకై ప్రాముఖ్యత ఇవ్వాలని , పర్యావరణాన్ని పరిరక్షించటం ప్రాథమిక విధిగా భావించి సమాజానికి చేయుత నివ్వాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా . వి . నరేందర్ రెడ్డి అన్నారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ - టెక్నో పాఠశాలలో అట్టహసంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ మట్టి గణపతి ఉత్సవ్ కు ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు . ప్రారంభానికి ముందు వారు సంప్రాదాయబద్ధంగా మహాగణపతికి వేదమంత్రాల మధ్య జ్యోతిప్రజ్వలన చేసి పూజలు ఆచరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరు తుచ తప్పకుండా ఆచారాలను సంప్రాదాయాలను పాటించాలని తద్వారా శుభఫలాలను పొందాలని చెప్పారు . ప్రకృతి సమాజానికి కావాల్సిన వనరులను కల్పిస్తున్నదని మరియు వాటిని పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నదని చెప్పారు . నేడు సమాజంలో చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మరియు ఎటువంటి ప్రకృతి పట్ల బాధ్యత లేకుండా వ్యవహరించడం చాలా విచారకరమని తెలిపారు . గణపతి ఉత్సవాలు అనగానే యువతకు చాలా ఉత్సహం వస్తుందని మరియు వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తున్నదని చెప్పారు . అదే యువత బాధ్యతయుతంగా మెదిలి సమాజహితంగా వ్యవహరించాలని సూచించారు . నేడు చాలా మందికి అవగాహన లేకపోవటం వలన ఇష్టానుసారంగా ప్రతిమలను ప్రతిష్టిస్తున్నారని గుర్తు చేస్తు ప్రతిష్టించటం చాలా మంచి సూచీక కాని వారు పర్యావరణ ప్రేమికులుగా మట్టితో చేసినవి ప్రతిష్టించాలని సూచించారు . తద్వారా సమాజాన్ని కాలుష్య కొర నుండి కాపాడావచ్చని అభిప్రాయపడ్డారు . ప్రభుత్వం వారు నిర్వహకులకు పారితోషికాలను ప్రకటించాలని మరియు రాయితీలు ఇవ్వాలని కోరారు . నిర్వాహకులు అందరు తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణ నియమాలను పాటించాలని మరియు మనవాళికి రక్షణకవచంగా ఉండాలని కోరారు . సమాజానికి చేయుతనివ్వాటానికై మరియు నిర్వాహకుల్లో ఉత్సహం నింపటానికై నేడు పాఠశాలలో మట్టి గణపతి ఉత్సవాన్ని నిర్వహించామని తెలిపారు . ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని మరియు ప్రకృతి మిత్రునిగా వ్యవహరించాలని చెప్పారు . వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మట్టి గణపతియే మహగణపతి , మా గణపతియే మట్టిగణపతి వరాలిచ్చే గణపతి మరియు జై గణేశా .... జై గణేశా .... నృత్య ప్రదర్శనలు చాలా ఆకట్టుకున్నాయి . అవగహాన ర్యాలీలో భాగంగా మట్టిగణపతి కి జై , మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి గణపతియే మహాగణపతి అని నినాదాలు చేసి అవగాహన కల్పించారు మరియు తోటి వారిలో ఉత్సహం నింపారు . వేడుకలలో భాగంగా సుమారు 300 మంది విద్యార్థులు వివిధ దేవతామూర్తుల రుపాల్లో విచ్చేసి భక్తి వాతావరణాన్ని రెట్టింపు చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు , తల్లితండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు .

# జాతీయ మానవహక్కుల రాష్ట్ర కమిటీ సభ్యులుగా మధు యాదవ్ నియామకం




రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన గీస మధు యాదవ్ జాతీయ మానవహక్కుల సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గా నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన జాతీయ మానవహక్కుల సంఘం అధ్వర్యంలో నిర్వహించిన సామాజిక న్యాయ సేవా కార్యక్రమాల ఉత్సవాల సందర్భంగా గీస మధు యాదవ్ ని ఆ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు మన్మోహన్ లు జాతీయ మానవహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మధు యాదవ్ మాట్లాడుతూ మానవ హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని,అలాగే సమాజంలో అసమానతలు రూపుమాపడం కోసం తన వంతు కృషి చేస్తానని,మానవ హక్కుల పరిరక్షణ కోసం ఎల్ల వేళలా పని చేస్తానన్నారు.ప్రతి ఒక్కరికీ మానవ హక్కులను తెలియజేసి,ఎవరికీ అన్యాయం జరిగినా ముందుండి,నవ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తానని మధు యాదవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ న్యాయవాదులు మిట్టకోల వెంకట రామారావు, బట్టు శ్రీనివాస్ ,సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాదులు శ్రీరామ్ రెడ్డి, కుమ్మరి రాము మూర్తి,రాష్ట్ర మానవ హక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కేసీఆర్ లాంటి సీఎం మాకూ ఉంటే బాగుండేది : యూపీ రైతు

హైదరాబాద్, ఆగష్టు 26: తెలంగాణ రాష్ట్రంలో దండుగన్న వ్యవసాయం సీఎం కేసీఆర్ దార్శనికతతో అనతికాలంలోనే పండుగైన నేపథ్యంలో.. వ్యవసాయం దాని అనుబంధరంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, రైతు సంక్షేమ పథకాలు తమకూ కావాలని ఇతర రాష్ట్రాల రైతులు కూడా డిమాండ్ చేస్తున్న పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నది. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక కార్యాచరణను అమలు పరుస్తున్న తెలంగాణ రాష్ట్రం వైపు రైతు ప్రపంచం ఆశ్చర్యంతో చూస్తున్నది. రైతుబంధు ద్వారా పంటసాయం, రైతు కుటుంబాల్లో భరోసాను నింపే రైతు బీమాతో పాటు, 24 గంటలూ నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడం, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రెండు పంటలకు పుష్కలమైన నీరందించడంతోపాటు, అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర వ్యవసాయం పట్ల దేశ రైతాంగం ఆసక్తిని కనబరుస్తున్నది.



ఈ నేపథ్యంలో తెలంగాణలో జరుగుతున్న వ్యవసాయాభివృద్ధి, సాగునీటి రంగ అభివృద్ధిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల నుంచి బయలుదేరిన రైతు సంఘాల నాయకులు, ప్రతినిధులు హైదరాబాద్ చేరుకున్నారు. వారు క్షేత్ర స్థాయి పర్యటనకు బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడిగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించడానికి మేం తెలంగాణకు వచ్చామని తెలిపారు. ఈ పరిశీలన ద్వారా మా రాష్ట్రాల్లో కూడా తెలంగాణ అమలుచేస్తున్న రైతు సంక్షేమ వ్యవసాయ అభివృద్ధి విధానాల అమలుకు తమ ప్రభుత్వాలను డిమాండ్ చేస్తామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రి మాకూ ఉంటే బాగుండేదన్నారు. నష్టాలు లేకుండా తెలంగాణా రైతులు వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపారంగా కొనసాగించడం మాకెంతో ఆశ్చర్యం అనిపించిందన్నారు.

ఈ సందర్భంగా ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రైతు నాయకుడు హిమాంశ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎకరానికి రూ. 10 వేల రైతుబంధు సాయం, రూ. 5 లక్షల రైతు బీమా సాయం అందించడం దేశ రైతు చరిత్రలోనే గొప్ప పరిణామమన్నారు. దేశ వ్యాప్తంగా జరిగిన కిసాన్ ఆందోళనలో పాల్గొని అమరులైన రైతులకు, సీఎం కేసీఆర్ ఆర్థికసాయం అందించడం అభినందనీయమన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణకే కాదు.. దేశానికే రైతు బాంధవుడు అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్, ఒడిశా, పంజాబ్, కర్ణాటక తదితర 25 రాష్ట్రాలకు చెందిన రైతులు దాదాపు 100 మంది పాల్గొన్నారు. వారు తెలంగాణ వ్యవసాయం, సాగునీటి రంగ అభివృద్ధిని పరిశీలించేందుకు, క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరి వెళ్లారు.

# ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న మోదీ ప్రభుత్వం: చాడా వెంకట్‌రెడ్డి

కరీంనగర్ , ఆగష్టు 26: భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత దేశంలో ప్రధాని మోదీ.. కులచిచ్చు, మతచిచ్చు పెట్టి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి (అష్ట్రజీటజీ ఎవనిఎజీబి తీవటటఎ) ఆరోపించారు. బీజేపీ దాని అనుబంధ ఆర్ఎస్ఎస్, వీహెచ్‌పీ, ఏబీవీపీ, సంఘ్ పరివార్‌ల కనుసన్నల్లోనే దళితులు, ముస్లిం వర్గాలపై దాడులు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ మూడో వార్షిక మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మతతత్వ విద్వేశాలకు వ్యతిరేకంగానే మునుగోడులో టీఆర్ఎస్ పార్టీకి మద్దతిచ్చామని చెప్పారు.బీజేపీ నాయకులు తమ స్వార్థ రాజకీయాలకోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. దేశంలో మత పిచ్చి, ఉన్మాదం పెరిగిపోయిందని.. దానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఏకం కావలసిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ప్రధాని మోదీ మతోన్మాదం, నియంతృత్వ, ఫాసిస్ట్ విధానాలను వ్యతిరేకించకపోతే దేశం అంధకారంగా మిగిలిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన మోదీ.. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దానిని మర్చిపోయారని విమర్శించారు. సంస్కరణల పేరుచెప్పి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు.దేశంలో ఇప్పటికే ప్రతిపక్షలు పాలనలో ఉన్న తొమ్మిది రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టి బీజేపీ ప్రభుత్వాలను అధికారంలోకి తీసుకువస్తున్నాడని విమర్శించారు. భారతదేశ చరిత్రలో ఇంతగా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి మోదీ తప్ప ఇంకెవరూ లేరని విమర్శించారు. రాష్ట్రంలో సైతం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రధాని కుట్రలు చేస్తున్నాడని ఆరోపించారు.

# హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉచితంగా ఒక లక్ష మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ



హైదరాబాద్, ఆగష్టు 26: ఈ నెల 31వ తేదీన వినాయచ చవితిని పురస్కరించుకొని హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఉచితంగా ఒక లక్ష మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ పంపిణీ చేశారు.

వినాయక నవరాత్రులను మట్టి విగ్రహాలతో అత్యంత వైభవంగా ఇంటింటా జరుపుకోవాలని అరవింద్ కుమార్ పిలుపునిచ్చారు.

పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవటం వలన పిల్లల్లో పర్యావరణం పట్ల అవగాహన, చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 2017 నుంచి మట్టి వినాయక విగ్రహాలను హెచ్ఎండీఏ ఉచితంగా పంపిణీ చేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రజల్లో పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని 2017లో 30 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తే, 2022లో ఒక లక్ష మట్టి వినాయక విగ్రహాలను హెచ్ఎండీఏ ఉచితంగా పంపిణీ చేస్తున్నదని చెప్పారు.

ఈ నెల 29, 30 తేదీల్లో మాదాపూర్ మైండ్ స్పేస్, పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ ఆఫీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్, హెచ్‌జీసీఎల్ ఆఫీస్‌ల వద్ద మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అలాగే ఈ నెల 29, 30 తేదీల్లో మొబైల్ వెహికల్స్ ద్వారా మియాపూర్‌లోని ఎస్ఎంఆర్ వినయ్, మై హోం జూవెల్ పైప్ లైన్ రోడ్, ఇతర గేటెడ్ కమ్యూనిటీస్, ఇందు ఫార్చ్యూన్ పరిసర ప్రాంతాలు, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, మలేషియన్ టౌన్ షిప్‌లలో పంపిణీ చేస్తారు. మరో 5 ప్రాంతాల్లో రెసిడెన్సియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల ద్వారా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్నారు. విగ్రహాలు పంపిణికి, పర్యవేక్షణకు ప్రాంతాలు వారిగా ఇంచార్జి అధికారులను నియమించారు.

# పాతబస్తీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు : సీపీ సీవీ ఆనంద్




హైదరాబాద్, ఆగష్టు 26: శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిస్తున్న పాతబస్తీ ప్రజలకు నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ప్రార్థనల సందర్భంగా మక్కామసీదు, చార్మినార్ వద్ద ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీవీ ఆనంద్ శుక్రవారం మధ్యాహ్నం చార్మినార్ వద్దకు వెళ్లి ప్రార్థనల అనంతరం నెలకొన్న పరిస్థితులను పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పాతబస్తీలో ప్రశాంత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో షాపులు, హోటల్స్ రాత్రి 10 వరకు తెరిచి ఉంచే అంశంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గత రెండు రోజుల నుంచి రాత్రి 8 గంటలకే షాపులు, హోటల్స్‌ను మూసివేయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ నిబంధనను సడలించే విషయంపై పోలీసులు త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ ఆనంద్ హెచ్చరించారు. ఇటీవల అల్లర్లకు ప్రయత్నించిన వారిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకున్నారో నగర ప్రజలంతా చూశారని ఆయన తెలిపారు. మతవిద్వేషాలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఆ విషయంలో తమపై నమ్మకం ఉంచాలని కోరారు.




# మట్టి గణపతులతోనే పర్యావరణ పరిరక్షణ : వినోద్‌కుమార్



కరీంనగర్ , ఆగష్టు 26: గణపతి నవరాత్రుల్లో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పూజలు చేయాలని, దీనివల్ల పర్యావరణ పరిరక్షణకు కృషి చేసినవారవుతారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ సూచించారు.

ఈ నెల 31న వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో 10 వేల మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి శుక్రవారం ఆయన శ్రీకారం చుట్టారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రతిమ మల్టీప్లెక్స్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి, మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మట్టి విగ్రహాల పంపిణీ పోస్టర్ ఆవిష్కరించడంతో పాటు, విగ్రహాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ శాఖ ద్వారా లక్షలాది మట్టి వినాయక విగ్రహాలను గత ఐదు నెలల నుంచి తయారు చేయించినట్లు చెప్పారు.

ప్లాస్టిక్ నివారణ చర్యలో భాగంగా మక్కజొన్నతో తయారు చేసిన స్టార్చ్ బ్యాగ్‌లను వాడాలన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ప్రతి మండలంలోని ఎంపీటీసీలు, ఎంపీపీలు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో విగ్రహాలను ప్రజలకు అందిస్తామని చెప్పారు.

మట్టి విగ్రహాలను పెట్టి నీటి కాలుష్యాన్ని నివారించాలని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ ప్రజలను అవగాహన పరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ మాజీ చైర్మన్ ఈద్ శంకర్‌రెడ్డి, కార్పొరేటర్లు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సత్వర సేవలందించాలని కోర్టు పరిధిని పెంచాం

## --రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయన్

## -సీనియర్ సివిల్ కోర్టు ప్రారంభం





రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే సంకల్పంతో కోర్టుల పరిధి పెంచుతున్నామని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయన్ అన్నారు. శుక్రవారం వేములవాడ కోర్టు భవనంలో సీనియర్ సివిల్ కోర్టు సేవల ను ఆయన వారు ప్రారంభించారు . హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ వేములవాడ ఎంతో విశిష్టత గల పుణ్యక్షేత్రమని అన్నారు. ఇక్కడ కోర్టు సేవలు ఎంతో అవసరమని చెప్పారు. వేములవాడకు త్వరలోనే వచ్చి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుంటానని తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయ సేవలు అందించాలని కోర్టు పరిధినీ పెంచామని ఇందులో భాగంగానే వేములవాడలో సీనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేశామని అన్నారు. జూనియర్ సివిల్ కోర్టు పరిధిలో ఉన్న 20 లక్షల వాల్యుయేషన్ ను 10 లక్షల తగ్గించాలని యోచన ఉందని ఇందుకు ప్రతిపాదనలు కూడా వెళ్లాయన్నారు. హైకోర్టు పోర్టు పోలియో న్యాయమూర్తి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ వేములవాడ గొప్ప పుణ్యక్షేత్రమని ఇక్కడ కోర్టు సేవలు ప్రారంభించడం శుభసూచికమన్నారు. సీనియర్ సివిల్ కోర్టు ద్వారా కక్షిదారులకు, న్యాయవాదులకు సేవలు మరింత దరి చేరాయని చెప్పారు.

అనంతరం కోర్టు ను జిల్లా న్యాయమూర్తి ప్రేమలత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తులు రవీందర్, శ్రీలేఖ, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు ప్రతిక్ సిహాగ్, సౌజన్య, బార్ కౌన్సిల్ సీనియర్ సభ్యులు లక్ష్మణ్ కుమార్, డి.ఎస్.పి నాగేంద్ర చారి, ఏపీపీ విక్రాంత్, ఏజీపీ గుడిసె సదానందం, వేములవాడ సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సుధాకర్ , వసంతం, ఉపాధ్యక్షులు గడ్డం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, అనిల్ కుమార్, కోడిమ్యాల పురుషోత్తం, ఐయిల్నేని కిషోర్ రావు, గుండ రవి, సంటి సుజీవన్ ,పిట్టల మనోహర్, నాగుల సంపత్, కాతుబండ నర్సింగరావు, జంగం అంజయ్య, అవధూత రజినీకాంత్, పిట్టల భూమేష్, నక్క దివాకర్, అనిల్ కుమార్, రాజు, బొడ్డు ప్రశాంత్ తదితరులు ఉన్నారు

# కారులో ఊపిరాడక వ్యక్తి మృతి..

## రంగారెడ్డి జిల్లాలో ఘటన

రంగారెడ్డి, ఆగష్టు 26: ఇబ్రహీంపట్నంలో ఘోరం జరిగింది. తుర్కగూడ గ్రామానికి చెందిన ఏనుగు సత్తిరెడ్డి కారులో ఊపిరాడక చనిపోయాడు. ఈ ఘటన ఇవ్వాల (గురువారం) జరిగింది. నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభం కార్యక్రమం, సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తుర్కగూడ నుంచి జన సమీకరణ జరుగింది. టీఆర్ఎస్ వాహనాలలో తరలి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఓ కారులో ఏనుగు సత్తిరెడ్డి (70) మీటింగ్ కోసం కారులో ఎక్కాడు. అయితే.. ఆ కారు యజమాని మరో కారులో బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో కారు లాక్ వేయడంతో కారులోనే శ్వాస ఆడక చనిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ర్యాలీలు ధర్నాలకు అనుమతి లేదు

## --సామాజిక మాధ్యమాల్లో ఇతరులను కించపరిచే విధమైన పోస్టులు పెడితే చర్యలు

## --వేములవాడ పట్టణ సిఐ వెంకటేష



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): శాంతి భద్రతల దృశ్య వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ఆంక్షలు అమల్లో ఉన్నాయని పట్టణ సీఐ వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాలీలు ,ధర్నాలు, రాస్తారోకోలకు అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా వీటిని చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే బాక్సులతో శబ్ద కాలుష్యం అధికంగా అయి ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వాటికి అనుమతి లేదని చెప్పారు. ఎక్కడైనా అధిక శబ్దం చేసినట్లుగా ఫిర్యాదులు అందితే డీజేలను సీజ్ చేయడమే కాకుండా సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇతరులను కించపరచరాదని చెప్పారు. ఏదైనా మతం, ఇతర వర్గాలకు సంబంధించిన పోస్టులను పెడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సామాజిక మాధ్యమాల ద్వారా గ్రూపుల్లో వచ్చిన పోస్టులను తెలిసి, తెలియక కూడా సదరు సమాచారాన్ని ఇతర గ్రూపులోకి పంపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కావున ప్రజలు వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న పోస్టుల పట్ల తాము ప్రత్యేక నిగా పెట్టామని ప్రజలు గమనించాలని చెప్పారు.

# ది ఇన్వెంటర్ ఛాలెంజ్' రేపటి ప్రముఖ ఆవిష్కర్తలతో యూట్యూబ్లో విడుదల



హైదరాబాద్, ఆగష్టు 26: ఈ కార్యక్రమం కలర్స్ ఇన్ఫినిటీ ది ఇన్వెంటర్ ఛాలెంజ్ యూట్యూబ్ ఛానెల్‌లో ఆగస్టు 27, 2022 నుండి రాత్రి 8 గంటలకు ప్రసారం.నటి అహానా కుమ్రా హోస్ట్ చేసిన ఈ కార్యక్రమం ఆగస్టు 27 (శనివారం) నుండి రాత్రి 8 గంటలకు ప్రసారం కానుంది మరియు ఫీచర్ ప్యానెలిస్ట్‌లు ధ్రువ్ మధోక్, ధ్రువ్ భాసిన్, సరోవర్ జైదీ మరియు మాలినీ అగర్వాల్ వారి కలల ప్రాజెక్ట్‌లకు మార్గదర్శకంగా ఉంటారు. ఒక ఆలోచన ఆవిష్కరణను రేకెత్తిస్తుంది మరియు లెక్కలేనన్ని జీవితాలను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటుంది. భారతదేశం అంతటా మార్పు చేసేవారిని గుర్తించడం మరియు పెంపొందించడం, కలర్స్ ఇన్ఫినిటీ ది ఇన్వెంటర్ ఛాలెంజ్‌ను అందజేస్తుంది, ఇది ప్రతిభావంతులైన యువకులకు అనుభవజ్ఞులైన ప్యానెలిస్ట్‌లు మరియు మార్గదర్శకుల మార్గదర్శకత్వంలో అద్భుతమైన ఆవిష్కరణలను రూపొందించడానికి ఒక ప్రత్యేకమైన వేదికను అందిస్తుంది. ఇన్వెంటర్ ఛాలెంజ్ కలర్స్ ఇన్ఫినిటీలో ప్రసారం చేయబడుతుంది మరియు ఆగస్ట్ 27, 2022 నుండి రాత్రి 8:00 గంటలకు ది ఇన్‌వెన్‌టర్ చాలెంజ్ యుట్యూబ్ ఛానెల్‌లో ప్రసారం చేయబడుతుంది. విన్‌కో వెంచర్స్ ఈ షో యొక్క అంతర్జాతీయ ఫార్మాట్ యజమానులు, ఇది సరికొత్త అవతార్‌లో భారతలో? ప్రసారం కానుంది. 'ఇన్వెంటర్ ఛాలెంజ్' ప్యానెలిస్ట్‌లలో పరిశ్రమల నుండి ప్రముఖ వ్యక్తులు ఉన్నారు, వారు ప్రదర్శనకు వెన్నెముకగా ఉంటారు. ఇది నిపుణులు ధ్రువ్ మధోక్, ధ్రువ్ భాసిన్‌లను చూస్తారు – వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ ఆధారిత, వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్ అయిన అరటాలో సహ వ్యవస్థాపకులు; సరోవర్ జైదీ ?ఒక సామాజిక రూపకల్పన అభ్యాసకుడు; మాలినీ అగర్వాల్ – ఇన్ఫ్లుయెన్సర్, టీవీ హోస్ట్ వ్యవస్థాపకులు, పాల్గొనేవారికి వారి ఆలోచనలను ప్రోటోటైప్‌ల రూపంలో జీవం పోసేలా మార్గనిర్దేశం చేస్తారు. భాసిన్, మధోక్ యొక్క అరటా అనేది చర్మం మరియు జుట్టు కోసం వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్, ఇది 100% ప్రకృతి–ఉత్పన్న పదార్థాలను ఉపయోగిస్తుంది.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపునకు సుప్రీంకోర్టు తీర్పుతో టీయూడబ్ల్యూజే హెచ్ 143ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో సుప్రీం కోర్టు జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వెల్లడించి నందున, శుక్రవారం. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల పట్టణంలో ని జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆవరణలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ,రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు రాచర్ల లక్ష్మీ నారాయణ,ప్రధాన కార్యదర్శితీగల మల్లికార్జున్, టీయూడబ్ల్యూ జె సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్అధ్యక్షులు ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బుస్స. రామనాథం, ప్రధాన కార్యదర్శి పొన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు .జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తీర్పు ఇవ్వడం హర్షణీయమని అన్నారు

తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ,ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మారుతిసాగర్,సయ్యద్ ఇస్మాయిల్, రమణ ,ల నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉందన్నారు. సుప్రీం కోర్టులో జస్టిస్ రమణ ఇచ్చిన తీర్పుజర్నలిస్టులంతాగర్వించేదన్నారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలోబాధ్యతాయుతంగా పని చేసింది గ్రామీణ జర్నలిస్టులే అని అన్నారు క్షేత్రస్థాయిలో పనిచేసే గ్రామీణ జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట అగయ్య, ,రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సిరిసిల్ల సెస్ మాజీ, చైర్మన్ టి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి. గూడూరి ప్రవీణ్,టిఆర్ ఎస్ఉపాధ్యక్షులు కొమిరె సంజీవ్ ,జర్నలిస్టులు బుస్స రామనా థం, పొన్నం శ్రీనివాస్ గౌడ్, రాము ,వెంకటేష్, స్వామి,సంతోష్, శంకర్, తిరుపతి దేవేందర్, రాజశేఖర్, రఘు, శ్రీకాంత్,మహేష్, నాగేందర్, శ్రవణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో మహిళల కోసం హైపర్ లోకల్ కమ్యూనిటీ నిర్మించడంపై దృష్టి సారించిన కోటో ; సిటీ అంబాసిడర్ ప్రోగ్రామ్ ప్రారంభం



హైదరాబాద్, ఆగష్టు 26: రోజు రోజుకీ వృద్ధి చెందుతున్న డిజిటల్ ప్రపంచంలో ఆన్‌లైన్ భద్రత అనేది మహిళలకు కష్టసాధ్యంగానే ఉంది. అది దృష్టిలో పెట్టుకుని వెబ్3 ఆధారిత సోషల్ కమ్యూనిటీ వేదిక కోటో డిజైన్ చేశారు. నమ్మకమైన, పారదర్శక, వికేంద్రీకృత ప్రపంచం ద్వారా ఆన్‌లైన్‌ను సురక్షితంగా మార్చేందుకు కోటోప్రయత్నిస్తుంది. ఈ దిశగా కోటో ఇప్పుడు సిటీ అంబాసడర్ ప్రోగ్రామ్ ప్రారంభించింది. హైపర్ లోకల్ విధానంతో భారతదేశంలో 30 ప్రాంతాలలో దీనిని ప్రారంభించారు

కోటో కో?ఫౌండర్ అపర్ణ అచ్రేకర్ మాట్లాడుతూ ఈ సిటీ అంబాసడర్ కార్యక్రమం ద్వారా అన్ని వయసుల మహిళనూ చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అదే సమయంలో మహిళలు తమను తాము గుర్తించే ఆత్మవిశ్వాసం వంరా కలిగించనున్నామన్నారు.

IN THE COURT OF THE HONORABLE XII ADDL CHIEF JUDGE. AT : SECUNDERABAD. O.P.NO 350 of 2022.

Between;

**M.Vishnu Murthy.**

...Petitioner.

AND

**G.Bhoopal Reddy** & Others.

...Respondents.

TO, R1 & 2

1.Aithagoni. Yadaiah, S/O:Narsimha, R/O: H.NO-3-9-219E, Chandrapuri, Mansoorabad, Saroornagar, R.R.District.

Aithagoni. Sai Ram, S/O:A.Yadaiah, R/O: H.NO-3-9-219E, Central Bank Colony, L.B.Nagar, R.R.District.

Please take notice that the above petitioners have filed the above O.P. for compensation for the injuries sustained by Mr. M.Vishnu Murthy, in R.T.A. against you and other Respondents. The above case is posted on **27-09-22** for your appearance at about 10-30 A.M before the above said court. Hence you are here by called upon to appear before the above said court on the above said time person ally or through your coun sel. If you are failed to appear the matter will be decided in your absence.

( By the order of the court )

**Sri.K.Chandrashekar,**
Advocate
Secunderabad.
Ph-9290997676

# కానిస్టేబుళ్ళ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు

**- 105 పరీక్షా కేంద్రాలలో 39,551మంది అభ్యర్థులు**

**- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్**



ఖమ్మం, ఆగష్టు 26: (నేటినిజం ప్రతినిధి): టిఎస్‌ఎల్పిఆర్బి, జెఎన్ టియుహెచ్ ఆధ్వర్యంలో ఆగస్టు 28 తేదీన నిర్వహించనున్న కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్షకు పకడ్బందీ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 105 పరీక్షా కేంద్రాలలో 39,551 మంది అభ్యర్థులు కానిస్టేబుళ్ళ అర్హత రాత పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు.

ఇందులో ఖమ్మం నగరం, పరిసరాల పరిధిలోని 89 పరిక్ష కేంద్రాలలో 31,415 మంది అభ్యర్థులు, అదేవిధంగా సత్తుపల్లిలోని 16 పరిక్ష కేంద్రాలలో 8,136 మంది అభ్యర్థులు పరిక్ష వ్రాయనున్నారని తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు జిల్లా రీజినల్ కో – ఆర్డినేటర్లు పూర్తి చేశారని తెలిపారు.

రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు బయోమెట్రిక్ విధానం ద్వారా వేలి ముద్రలు తీసుకోనే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సమయానికి ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి రావల్సి వుంటుందని, పరీక్షకు సంబంధించి నియమ నిబంధనలు హాల్ టికెట్లో పొందుపరిచి వుంటాయని, పరీక్ష గదిలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులతో ఇతర వస్తువులను అనుమతించరని తెలిపారు. పరీక్షకు సంబంధించిన నిబంధనలు పూర్తిగా పారదర్శకంగా అమలవుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పే వారిని నమ్మరాదని, అలాంటి వ్యక్తులు ఏవరైనా తారసపడితే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

### పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రిలిమినరీ వ్రాత పరీక్షల సందర్భంగా అయా పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మొత్తం 105 పరీక్షా కేంద్రాల వద్ద ఈ ఆంక్షలు అమలుల్లో వున్నందున ఆగష్టు 28 న ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు పరిక్ష కేంద్రాల సమీపంలో 500 అడుగుల లోపు ఎలాంటి సభలు, ర్యాలీలకు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. నిషేధం వున్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో సమీపంలో జిరాక్స్ సెంటర్లు మునివేయాలని సూచించారు. ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఇండియా ఇట్‌మి సొసైటీ దాని కోసం నామినేషన్లను తెరుస్తుంది

## -2వ ఎడిషన్ ఆఫ్ ఇండియా ఇట్‌మి సొసైటీ అవార్డ్స్ 2022



హైదరాబాద్, ఆగష్టు 26: ఇండియాఇట్‌మి – భారతదేశపు పయనీర్ మరియు అతిపెద్ద టెక్స్‌టైల్ మెషినరీ ఎగ్జిబిషన్ 2వ గ్రాండ్ ఎడిషన్ ఆఫ్ ఇండియా ఇట్‌మి సొసైటీ అవార్డ్స్ 2022 కోసం నామినేషన్లను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉంది. భారతదేశం ప్రపంచానికి సూపర్ టెక్నాలజీ ప్రొవైడర్‌గా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది.

100 మంది భారతీయ టెక్స్‌టైల్ మెషినరీ ఛాంపియన్‌లను అభివృద్ధి చేయాలనే దృక్పథంతో, ఇండియాఇట్‌మి సొసైటీ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ మరియు టెక్నాలజీ ప్రొవైడర్ యొక్క మొదటి నుండి పెరుగుదలను చూసింది. ఇప్పుడు, టెక్స్‌టైల్ టెక్నాలజీ ఢ ఇంజినీరింగ్ వాటాదారుల అంకితభావం కృషిని గుర్తించడంపై దృష్టి సారించి 2వ ఎడిషన్‌ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నాము.ఇండియా ఇట్‌మి సొసైటీ అవార్డ్స్ 2022ని 8 డిసెంబర్ 2022న ఇండియా ఎక్స్‌పోజిషన్ మార్ట్, గ్రేటర్ నోయిడా, ఉత్తరప్రదేశ్‌లో అందించడానికి షెడ్యూల్ చేయబడింది.

రాయబారులు, కౌన్సిల్ సభ్యులు, వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర మంత్రులు, జౌళి ఢ రాష్ట్ర కమిషనర్లు మరియు ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రాతినిధ్యం వహించే అంతర్జాతీయ ఢ జాతీయ ప్రతినిధుల ఉనికిని కలిగి ఉండే అతిపెద్ద టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ షో ప్రారంభానికి ఈ అవార్డులు టోన్ సెట్ చేస్తాయి.

ఇండియాఇట్‌మి సొసైటీ చేపట్టిన ప్రగతిశీల పని గురించి వ్యాఖ్యానిస్తూ, భారతదేశ ఇట్‌మి సొసైటీ ఛైర్మన్ శ్రీ. హా హరి శంకర్ మాట్లాడుతూ, "ఈనాటి యువత మన వస్త్రాల యొక్క రంగుల భవిష్యత్తు అని సొసైటీ ఢ సెల్ఫ్ బలంగా విశ్వసిస్తోంది, అందుకే 2022 ఎడిషన్‌లో మా ఆవిష్కర్తల కోసం అంకితమైన అవార్డు కేటగిరీకి అదనంగా, మేము ఎల్లప్పుడూ అభ్యాసకుల కోసం నాలెడ్జ్ ప్రోగ్రామ్‌లను పరిచయం చేస్తున్నాము. వినూత్న పరిశోధకులకు మరియు సాంకేతిక అధ్యాపకులకు జ్ఞానాన్ని గుర్తించడానికి మరియు శక్తివంతం చేయడానికి అలాగే నాలెడ్జ్ హబ్ –టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లు ఢ ఎప్పటికప్పుడు మారుతున్న పరిశ్రమల మధ్య క్రియాశీల అనుసంధానంగా పనిచేయడానికి మా సమాజం సంవత్సరాలుగా అనేక నిర్మాణాత్మక కార్యక్రమాలను ప్రారంభిస్తోంది.

మా అవార్డ్‌లో గుర్తింపు పొందిన ఇన్నోవేటర్ విజయగాథ మరింత మంది యువతను టెక్స్‌టైల్స్‌లో ఆర్ అండ్ డి వైపు ఆకర్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అవార్డులు మన దేశంలోని టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ రంగంలో సానుకూల మార్పును ప్రభావితం చేసిన అసాధారణమైన ఢ ముఖ్యమైన సహకారాన్ని గుర్తించడానికి సమాజం యొక్క వినయపూర్వకమైన ప్రయత్నం.




Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.